RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశిష్ట ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలాల వారిగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 04 సంచిక: 06 పేజీలు: 12 శనివారం14 జూన్2025

## వారంలో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్

ప్రజా గొంతుక డెస్క్ లోకల్ బాడీ ఎన్నికలపై మంత్రి సీతక్క క్లారిటీ ఇచ్చారు. వారం రోజుల్లో పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ వస్తుందని చెప్పారు. మహబూబాబాద్ పర్యటనలో ఉన్న సీతక్క ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు.రెండు మూడు రోజుల్లో రైతులకు రైతు భరోసా డబ్బులిస్తామని చెప్పారు. ఇప్పటికే సర్పంచ్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేస్తున్నారు అధికారులు. నోటిఫికేషన్ వచ్చిన నెలరోజుల లోపే ఎన్నికలను పూర్తి చేసేలా ప్లాన్ చేస్తోంది ప్రభుత్వం.




## కొమ్మినేనికి సుప్రీంకోర్టు బెయిల్



ప్రజా గొంతుక డెస్క్ సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది.. కొమ్మినేనికి బెయిల్ మంజూరు చేసింది సుప్రీంకోర్టు..కొమ్మినేనిని వెంటనే విడుదల చేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది.. అసలు, విశ్లేషకుడి వ్యాఖ్యలతో జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుకి సబంధం లేదని స్పష్టం చేసింది.. కొమ్మినేని విడుదల నిబంధనలు ట్రయల్ కోర్టు చూసుకుంటుందని జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్ ధర్మాసనం పేర్కొంది.. ఇక, ఇంకోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేయవద్దని, వాటిని ప్రోత్సహించే విధంగా ప్రవర్తించవద్దని వార్నింగ్ ఇస్తూ.. భవిష్యత్‌లో జాగ్రత్తగా ఉండాలని సూచించింది సుప్రీంకోర్టు..

# కొత్తగా 571 స్కూల్స్
## సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు మరో గుడ్ న్యూస్ తెలిపింది. రాష్ట్రంలో భారీగా కొత్త ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి) ప్రకటించారు.పాఠశాలలు పునః ప్రారంభమైన నేపథ్యంలో తెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో విద్యాశాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి గారు సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడానికి అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని స్పష్టం చేశారు.విద్యా ప్రమాణాలు పెంపు



లక్ష్యంతో రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. బోధన ప్రమాణాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు సూచించారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని చెప్పారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు.


## తొలి అడుగు విజయ యాత్ర



ప్రజా గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఈనెల 23 నుంచి నెల రోజులపాటు ఇంటింటికీ 'తొలి అడుగు' విజయ యాత్ర కార్యక్రమం నిర్వహించబోతోంది. ఈ నేపథ్యంలో టీడీపీ సంస్థాగత కమిటీలు త్వరగా పూర్తి చేయాలని..పార్టీ కోసం పని చేసేవారికి చోటు కల్పించాలని నాయకులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. జులైలో పార్టీ నేతలు, కార్యకర్తలకు నాయకత్వ శిక్షణా శిబిరాలు నిర్వహించాలని తలపెట్టారు. ఇకపై ఎమ్మెల్యేలు ప్రతి రోజూ పార్టీకి కొంత సమయం కేటాయించాలని టీడీపీ అధినేత చంద్రబాబు ఆదేశించారు.

## రిజిస్ట్రేషన్ ధరల పెంపు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా స్థిరాస్తి మార్కెట్ విలువలను సమీక్షించేందుకు సన్నాహాలు చేస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) మరియు రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) మధ్య భాగాలలో భూముల మార్కెట్ విలువలు గణనీయంగా పెరిగాయి.దీనిని దృష్టిలో ఉంచుకొని ఆయా ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ధరలను తిరిగి నిర్ణయించాలనే దిశగా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, త్వరలో కొత్త మార్గదర్శక విలువలు అమలులోకి వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే సంబంధిత శాఖ అధికారులు పలు మండలాల్లో స్థలాల మార్కెట్ ధరకట్టను సమీక్షించేందుకు ఫీల్డ్ పరిశీలనలు ప్రారంభించారు. ప్రత్యేకించి అపార్ట్‌మెంట్ల ధరల విషయంలో సుమారు 30 శాతం మేర పెంపు ఉండే సూచనలు ఉన్నాయి. ఇక ఓపెన్ ప్లాట్ల విషయంలో మాత్రం పెంపు శాతం వందకు పైగా ఉండొచ్చని సమాచారం.



# తిరుమలలో ఫ్రీ జర్నీ

ప్రజా గొంతుక డెస్క్ శ్రీవారి భక్తులకు టీటీడీ మరో తీపికబురు చెప్పింది. తిరుమల లోని అన్ని ప్రాంతాలకు వెళ్లేందుకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనుంది. మహిళలకు తిరుమలలో ఆర్టీసీ బస్సు ప్రయాణం సౌకర్యం ఉచితంగా అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో శ్యామలరావు తెలిపారు.ఉచిత బస్సు సర్వీసు తొలి దశలో 150 బస్సులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు. తిరుమల గిరులపై వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణంలో మహిళలకు భద్రత, సౌకర్యం కల్పించాలన్నదే ఈ పథక ప్రయోజనం. భక్తుల కోసం అనేక సేవలను అందిస్తున్న టీటీడీ, ఇప్పుడు మహిళలకు ప్రత్యేకంగా ఉచిత బస్సు సేవలను అందించడంతో ఇది ప్రజల్లో మంచి స్పందనను పొందనుంది.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం14 జూన్2025




## మేము సైతం తలసేమియ వ్యాధి భాదితుల
# సహాయార్థం రక్తదానం చేస్తాం



(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్:13అమీర్అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హాలియా పట్టణంలో జూన్15 ఆదివారం తలసీమియా వ్యాధి భాదితుల సహాయార్ధంరక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంకి స్వచ్ఛందంగా హాలియా పట్టణంలోని కిరాణం మర్చంట్స్ అసోసియేషన్ బజాజ్ ఫైనాన్స్ సిబ్బంది వ్యాపార వేత్తలు యువకులుఉపాధ్యాయులు రక్తదానం చేసేందుకు ముందుకు రావడం అభినందనీయం



## ప్రాథమిక పాఠశాల నందు
# అక్షర అభ్యాసం...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 13 ( ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల్ పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో నేడు ప్రాథమిక పాఠశాల నందు ఒకటవ తరగతిలో జాయిన్ అయినవారికి అక్షర అభ్యాసం పిల్లలకు నిర్వహిస్తూ.. పిల్లలకు స్కూల్ అంటే దేవాలయం అన్నారు.అలాగే పిల్లలను ఇప్పటినుండే అలవడిక నేర్పేది ఒక విద్య మాత్రమే అన్నారు.అనంతరం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం నల్లన్న సారు మాట్లాడుతూ.. ఒకటవ తరగతి పిల్లలకు మూర్తిమత్వ భావాలు నేర్పేది మా గురువులపైనే ఉంటుంది అన్నారు.అదేవిధంగా బుచ్చన్న సారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం కూడా అక్షర అభ్యాసం అనేది జరగడం పిల్లలకు సృజనాత్మకత అనేది పెరుగుతుంది అన్నారు. అంగన్వాడి సెంటర్లలో చిన్న శిశువులకు అలవాడిగా మూర్తిమత్వ భావాలు అలవాడి చేశాం అంగన్వాడీ టీచర్లు అన్నారు. మరియు అక్షర అభ్యాస కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లన్న, బుచ్చన్న సారు,అరుణకుమారి, అంగన్వాడీ టీచర్లు వెంకటేశ్వరమ్మ, సువర్ణమ్మ, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## సద్దలోని పల్లి గ్రామంలో
# గ్రామ సభ...


జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 13 ( ప్రజా గొంతుక), జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో నేడు గ్రామ సభలో గ్రామానికి సంబంధించిన ఇతరత్రా అంశాల పైన మంచినీరు,పార్కింగ్,విది దీపాలు, చెత్తాచెదారం, అలాగే వానాకాలం సీజన్లో కరెంటు, డ్రైనేజీలు, వాటిపైన గ్రామ సభలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రాథమిక పాఠశాల టీచర్లు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ,అంగన్వాడీ టీచర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల
# మంజూరు పత్రాలు అందజేత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 13:మెదక్ జిల్లా. శివంపేట మండలం, దొంతి గ్రామంలో ఇందిరమ్మ కమిటీ ద్వారా ఎంపికైన అర్హులైనటువంటి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు ప్రొసీడింగ్ పత్రాలు గ్రామపంచాయతీ కార్యదర్శి శంకర్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు భువనగారి శ్రీనివాస్ మరియు చుక్క శ్రీనివాస్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపాల్ రెడ్డి, శ్రీకాంత్,సత్యనారాయణ స్వామి,రాజు స్వామి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బండి రమేష్ కి శుభాకాంక్షలు తెలిపిన కూకట్పల్లి ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్క నాగరాజు




ప్రజా గొంతుక కూకట్ పల్లిఇటీవల టీపీసీసీ ఉపాధ్యక్షుడు గా నియమితులైన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ను ఆంజనేయనగర్ కాలనిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం వారిని కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్క నాగరాజు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల మాలతో శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు జగన్, పాషా,బాషీపాక యాదగిరి, రమేష్ పాటిల్, కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
# చిత్రపటానికి పాలభిషేకం .



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 13:మెదక్ జిల్లా. శివంపేట మండలం,గోమారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం నిరుపేదలకు గత పది సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నవారికి కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గారి చొరవతో మంజూరైన 40 మందికి ఇండ్ల పట్టాలను పంపిణి చేయడం జరిగింది. ప్రత్యేకంగా అదనపు ఇండ్ల మంజూరుకు చొరవ చూపిన నర్సాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి కి ధన్యవాదములు తెలుపుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెద్దపుట్లోరి మాధవ రెడ్డి, మాజీ ఎంపిటిసి నర్సింహా రెడ్డి,సుధీర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి, కాముని శ్రీనివాస్, కుమ్మరి ఆంజనేయులు,శ్రీధర్ రెడ్డి,చెవిటి నర్సింలు, నాగరాజు, ఎర్రోళ్ల కృష్ణ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యల
# పరిష్కారానికి సిపిఐ డిమాండ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న పలు మౌలిక సదుపాయాల కొరతలను తొలగించి, సమగ్ర వైద్య సదుపాయాలను కల్పించాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ఆర్ఎంవో డాక్టర్ ప్రదీప్ రాజుకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పెర్ముల గోపాల్, తాలూకా నాయకుడు ఎస్. మల్లేష్ మాట్లాడుతూ, 70 పడకల హాసుపిటల్ వద్ద కేవలం ఐదుగురు కాంట్రాక్ట్ డాక్టర్లే ఉండగా, పర్మినెంట్ డాక్టర్లు లేకపోవడం బాధాకరమన్నారు. వెంటనే పర్మినెంట్ డాక్టర్లను నియమించి, ఆసుపత్రిని 100 పడకల హాసుపిటల్గా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు గత ఐదు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో వారు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే జీతాలు విడుదల చేయాలని కోరారు. లిఫ్ట్ పనికిరాకపోవడంతో రోగులు, గర్భిణులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. లిఫ్టును తక్షణమే మరమ్మతు చేయాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు మూడవ నెల మరియు తొమ్మిదవ నెలల్లో స్కానింగ్ చేయించే విధంగా ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రతి మంగళవారం మాత్రమే ఆపరేషన్లు జరుగుతున్నాయని, ప్రతి శుక్రవారం కూడా ఆపరేషన్లు నిర్వహించాలన్నారు.సిబ్బంది కొరత కారణంగా హాసుపిటల్కు వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీలైనన్ని త్వరగా సిబ్బందిని నియమించాలని కోరారు. ఈ డిమాండ్లను తక్షణమే పరిష్కరించకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో హాసుపిటల్ ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపట్టుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాలూకా నాయకురాలు ఎన్. తిరుపతమ్మ, కే. భాస్కర్, మాధవి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నల్లమల్ల గిరిజన రైతులు
# రాష్ట్రస్థాయి మాస్టర్ ట్రైనర్స్గా



ఇందిరా సౌర గిరి వికాసం పథకాన్ని ఆదర్శంగా మలుస్తున్న నాగర్కర్నూల్ జిల్లా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం కింద నల్లమల ప్రాంతంలోని గిరిజన రైతులు రాష్ట్రస్థాయి మాస్టర్ ట్రైనర్స్గా అభివృద్ధి చెందనున్నారు. ఈ మేరకు ప్రత్యేక ఉద్యాన శిక్షణలను రాష్ట్రస్థాయి పరిశోధన కేంద్రాల్లో అందించేందుకు కలెక్టర్ బాదావత్ సంతోష్ ఏర్పాట్లు చేపట్టారు. ఇప్పటికే మే నెలలో అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలంలోని మాచారం గ్రామంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించారు. ఇందులో భాగంగా 30 మంది లబ్ధిదారులు పండ్ల తోటలు సాగు చేస్తున్నారు. ఈ క్రమంలో మూడు మంది రైతులు ౦ కే. రాజకుమార్, యు. లక్ష్మి, యు. అలివేల ౦ ప్రత్యేక శిక్షణ కోసం ఎంపికయ్యారు. ఈ ముగ్గురిని పాలెం కె.వి.కె కేంద్రం, నల్లగొండ మల్లేపల్లి ఉద్యాన శిక్షణా కేంద్రం, సంగారెడ్డి ఉద్యాన పరిశోధనా కేంద్రాల్లో నిమ్మ, మామిడి, బత్తాయి వంటి పంటలపై పూర్తిస్థాయి శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ అనంతరం వీరిని రాష్ట్రవ్యాప్తంగా ఇతర లబ్ధిదారులకు శిక్షణ ఇచ్చే మాస్టర్ ట్రైనర్స్గా వినియోగించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, “గిరిజన రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. బీడు భూముల్లో పండ్ల తోటల సాగు ద్వారా వారి జీవనోపాధిని మెరుగుపరచాలని చూస్తున్నాం. సౌర శక్తి వినియోగంతో పర్యావరణ పరిరక్షణకు కూడా ఇది తోడ్పడుతుంది,” అని పేర్కొన్నారు.

మామిడి, అవకాడో, బత్తాయి, కొబ్బరి, జామ, సీతాఫలం, నిమ్మ, నేరేడు, మునగ, పూల మొక్కలు, ఆయుర్వేద మొక్కల సాగుతోపాటు మార్కెటింగ్ అంశాలపై కూడా శిక్షణ ఇచ్చి నల్లమల ప్రాంతాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖాధికారి వెంకటేశం పాల్గొన్నారు.

# ఉమామహేశ్వర రిజర్వాయర్‌కు వ్యతిరేకంగా రైతుల ఆందోళన



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- బల్మూర్ మండలంలోని అనంతవరం గ్రామంలో ప్రతిపాదిత ఉమామహేశ్వర రిజర్వాయర్ నిర్మాణానికి వ్యతిరేకంగా రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనుమతి లేకుండా భూములపై సర్వేలు చేపడుతున్నట్టు ఆరోపిస్తూ, రైతులకు మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు ఘాటుగా స్పందించారు.అనంతవరం గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బల్మూర్, అనంతవరం, మైలారం, అంబగిరి గ్రామాల్లోని రైతులు సుమారు 2601 ఎకరాల భూములు కోల్పోవాల్సి వస్తుందని, ఇప్పటివరకు రైతులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ప్రభుత్వ యంత్రాంగం సర్వేలు నిర్వహించడం దారుణమని విమర్శించారు. “భూమి మా హక్కు అయితే, అనుమతి లేకుండా సర్వేలు చేయడానికి అధికారులకు ఎక్కడి నుండి హక్కు వచ్చింది?” అంటూ ఆయన మండిపడ్డారు. రైతులను మోసం చేసే చర్యలకు వ్యతిరేకంగా సమూహంగా తిరుగుబాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.2017లో తెరాస ప్రభుత్వం తీసుకొచ్చిన భూసేకరణ చట్టం రైతులకు అన్యాయం చేస్తున్నదని వ్యాఖ్యానించిన వెంకట్రాములు, “తెల్ల కాగితంపై వేలిముద్ర పెట్టే వరకు భూమి భద్రంగా ఉంటుంది. ఒకసారి ముద్ర పెడితే భూమిని కోల్పోవాల్సి వస్తుంది” అని హెచ్చరించారు. ఉమామహేశ్వర రిజర్వాయర్ నిర్మాణం వల్ల భూములు కోల్పోవాల్సిన అవసరం లేకుండా, స్థానికంగా ఉన్న గొలుసుకట్టు చెరువు, రుసుల చెరువు, రామగిరి చెరువు, కొత్త చెరువుల అభివృద్ధి ద్వారా సాగునీరు అందించవచ్చని సూచించారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని రిజర్వాయర్ నిర్మాణాన్ని ఆపాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకపోతే, వ్యవసాయ కార్మిక సంఘం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ ఉద్యమాలు, ఆందోళనలు నిర్వహిస్తామని వెంకట్రాములు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహులు, అధ్యక్షులు ఆంజనేయులు, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, నాయకులు నాగరాజు, శివకుమార్, సైదులు, రైతులు రాజేష్, అంతయ్య, స్వామి, శీను, బంగారయ్య, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# అర్హులైన 9 మంది లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలు అందజేత.

గూడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉష గొని శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో,

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 13: మెదక్ జిల్లా. శివంపేట మండలం గూడూరు గ్రామంలో అర్హులైన 9 మంది నిరుపేదలైనటువంటి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసిన గ్రామ పంచాయతీ సెక్రెటరీ కవిత,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్, ఇండ్ల మంజూరుకు కృషి చేసినటువంటి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డికి, మండల అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్ కి, మండలంలోని నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డమీద కృష్ణ గౌడ్, ఎండి. చాంద్, బంగారయ్య, జాంగిర్, ఎండి. యూనుస్, నర్సింలు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐజాతీయమహాసభలకు..... ఆకారపు నరేష్ ఎంపిక



(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్:13నల్లగొండ జిల్లా హాలియా:భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 18వ జాతీయ మహాసభలకు నాగార్జునసాగర్ నియోజకవర్గం, బంకాపురం గ్రామానికి చెందిన నల్గొండ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ ఎంపికయ్యారని ఒక పత్రిక ప్రకటన లో తెలియజేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ అధ్యయనం, పోరాటం అనే లక్ష్యాలతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం ఆశయాల జెండాతో 1970లో ఎస్ఎఫ్ఐ సంఘం ఏర్పడ్డ కేరళ రాష్ట్రంలో జూన్ 27 నుండి 30 వరకు జరిగే ఎస్ఎఫ్ఐ 18వ జాతీయ మహాసభలకు తనను ఎంపిక చేయడం గర్వించదగ్గమన్నారు ఈ మహాసభలలో నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్య రంగ సమస్యల గురించి ఈ జాతీయ మహాసభలో చర్చించి భవిష్యత్తు విద్యార్థి ఉద్యమాల కార్యచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు సహకరించిన అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు

# కూలిన విమానం మృతులకు కోటి చొప్పున పరిహారం ఇవ్వాలి.....

బొజ్జ చిన్న మాదిగ.ఎమ్మార్ పీఎస్,దేవరకొండ మండలం ఇన్చార్జి.



(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్:13గుజరాత్ రాష్ట్రంలో అహ్మదాబాద్ లో ఎయిర్ ఇండియా విమానం ప్రమాదవశాత్తు కుప్పకూలిపోయిన ఘోరమైన ఘటన దేశ ప్రజలను తీవ్ర దిగ్భ్రందతికి గురిచేసింది.గాలిలోకి ఎగిరిన విమానం అతి కొద్ది నిమిషాల వ్యవధిలోనే ఘోరంగా ప్రమాదానికి గురికావడం అత్యంత విచారకరం విమానం కుప్పకూలిన మెడికల్ కాలేజీ ఆవరణలో ఉన్న దారుణ పరిస్థితి నీ చూస్తుంటే ప్రతి ఒకరి ఉదయం తీవ్రంగా కలిసి వేస్తుంది. విమానంలో ప్రయాణం చేస్తున్న వారిలో ఒకరు మినహా మిగతా వారంతా మృతి చెందడం అత్యంత విచారకరం వారికి నివాళులు తెలుపుతున్నాము వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాం వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాము. ఈ ఘటనలో వైద్య విద్యార్థులు కూడా ప్రమాద బారిన పడడం విచారకరం ఈ ప్రమాదంలో గాయాల పాలైన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను ఈ ప్రమాదం ఏ నిర్లక్ష్యం వల్ల జరిగిందో ఇందులో ఏ లోపం ఉన్నదో ఈ ఘటనకు కారణం ఏమిటో మొదలుకొని విషయాల మీద కేంద్ర ప్రభుత్వం సమగ్రమైన విచారణ జరిపించాలి ఈ ఘటనకు పూర్తి బాధ్యత టాటా గ్రూపు కంపెనీ బాధ్యత వహించాలి కృతజ్ఞతలు తెలుపుతూ. బాధిత కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం తరఫున ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని కోరుతున్నాం. గాయపడిన వారిని కేంద్రం ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరుతు ఇలాంటి ఘటన మళ్లీ పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. .

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 13: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని, ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శ్రీరామ్ నగర్ కాలనీ లోని 1వ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. అందరి పిల్లలకు నూతనంగా పలకలు అందించగా, హెచ్ఎం అర్చన కుమారి, హెచ్ఎం సుజాత, ఉపాధ్యాయులు లక్ష్మణ రావు, స్వప్న కుమారి, రాజేంద్ర ప్రసాద్, అంగంవాడి టీచర్స్ కృష్ణవేణి, నవీన, చిన్నారుల తల్లితండ్రులు హాజరయ్యారు.



# అనునిత్యం బ్రిడ్జి కింద మంటలే

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్:13నల్గొండ జిల్లా :నాగార్జునసాగర్ నియోజకవర్గంహాలియా మున్సిపాలిటీమిర్యాలగూడ హైవే బ్రిడ్జి కింద.. ప్రతిరోజు భారి స్థాయిలో ఎగిసి పడుతున్న మంటలు... దట్టమైన పొగతో వస్తూపోయే వాహనదారులకు తీవ్ర ఆటంకం కలగడం జరుగుతున్నది.. దట్టమైన పొగ రోడ్డుపై రాకతో ఆ ప్రదేశంలోనే కొన్ని ప్రమాదాలు కూడా జరిగాయి...కొంతమంది ప్లాస్టిక్ సామాను అమ్ముకునే వారే మంటలు అంటిస్తున్నట్లు ఆ ప్రదేశంలో ఉండే రైతులు తెలియపరిచారు... ఆ చోట టైర్లు, రబ్బరు, తీగలు, ఫీజులు కాల్చి అందులో వచ్చే సామాగ్రిని సమీప పాత ఇనుప కొట్టు షాపులలో అమ్ముకుంటున్నట్లు తెలియపరిచారు...వారి అవసరాలకు ఆ ప్రదేశంలో మంట పెట్టుట వలన... బ్రిడ్జి నాణ్యత లోపించే అవకాశాలు మరి ఎక్కువే ఎందుకంటే ప్రతిరోజు క్రింద మంట పెడుతున్నారు కాబట్టి...వాహనదారులకు తీవ్ర అంతరాయం...కావున దయచేసి మున్సిపాలిటీ అధికారులు ఆర్ అండ్ బి అధికారులు మరియు పోలీస్ అధికారులు తక్షణమే దృష్టి సారించి ఆ ప్రదేశములో మంట పెట్టకుండా బ్రిడ్జిని పరిరక్షించి వాహనదారులకు సుఖమైన ప్రయాణాన్ని అందించగలరని వాహనదారులు విన్నవించుకుంటున్నారు...



# బడిబాట కార్యక్రమంలో భాగంగా అక్షరభ్యాసం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 13:మెదక్ జిల్లా. శివంపేట మండలం, తిమ్మాపూర్ గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రాథమికోన్నత పాఠశాల తిమ్మాపూర్ నందు ఒకటవ తరగతి విద్యార్థులకు అక్షరభ్యాసం చేయించడం జరిగింది. పాఠశాలలో ఒకటో తరగతిలో 16 మంది విద్యార్థులు జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బుచ్చా నాయక్,గ్రామస్తులు, స్వయం సహాక సభ్యులు బృందాలు ఉపాధ్యాయులు, మాజీ ఉప సర్పంచ్ వెంకటస్వామి పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తి ని కలిసిన ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధిజూన్ 13)మెదక్ జిల్లా గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి. నీలిమ గారిని నూతన జిల్లా ఎస్పీ శ్రీ డి. వి. శ్రీనివాస రావు శుక్రవారం రోజు కోర్టు కార్యాలయం నందు పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం జిల్లాలో నేరాల నమోదు, దర్యాప్తు, కోర్టు కేలండర్ నెంబర్, కేసు ట్రయల్స్ లోక్ అదాలత్ నిర్వహణ, కేసులలో నేరస్తులకు శిక్షల అమలు తదితర అంశాల గురించి చర్చించారు. కోర్టు అధికారులు పోలీసులు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన కేసుల పరిష్కారం చూపాలని జడ్జి గారు అన్నారు.


# భూభారతి రెవెన్యూ సదస్సు అచ్చంపేట మార్కెట్ యార్డులో నిర్వహణ




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో భూభారతి రెవెన్యూ సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సైదులు, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, కౌన్సిలర్లు గౌరీ శంకర్, రమేష్ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.సదస్సులో భూసర్వే, రికార్డుల ఆధునీకరణ, ప్రజల సమస్యలు పరిష్కారంపై అధికారుల సందేహ నివృత్తి కార్యక్రమం సాగింది. ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలను అధికారులకు వివరించారు.


# కొత్తగూడెం మండలంలో ఎంఈఓ పర్యటన

విద్యా సంవత్సర పటిష్టతకు కీలక సూచనలు



ప్రజా గొంతుక న్యూస్ జూన్ 13 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం) మండలంలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో, మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ డాక్టర్ ప్రభుదయాల్ శుక్రవారం పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. 2 ఇన్ క్లెయిన్, నేతాజీ, కూలీ లైన్, మరియు మేదర బస్తీలలోని పాఠశాలల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భనలో అడ్మిషన్ ప్రక్రియ, అక్షరాభ్యాస కార్యక్రమం, మరియు బడిబాట కార్యక్రమాల పురోగతిని ఆయన సమీక్షించారు.పాఠశాలల్లో విద్యార్థుల నమోదు ప్రక్రియ, అక్షరాభ్యాస కార్యక్రమం ఎంతవరకు పూర్తయ్యింది అనే అంశాలపై ఎంఈఓ ఆరా తీశారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం బడిబాట కార్యక్రమాన్ని మరింత పటిష్టంగా కొనసాగించాలని ఆయన సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాల్సిన ఆవశ్యకతను డాక్టర్ ప్రభుదయాల్ నొక్కి చెప్పారు. దీనికి సంబంధించి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంపై ఎంఈఓ దృష్టి సారించారు. అకడమిక్ పరంగా తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రధానోపాధ్యాయులకు తగిన సూచనలు చేశారు. నాణ్యమైన విద్యను అందించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల వ్యవస్థను పటిష్టం చేయడానికి అందరూ కృషి చేయాలని ఎంఈఓ విశ్లేషించారు. మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన బోధన, మరియు సామాజిక భాగస్వామ్యం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ప్రజలకు మరింత చేరువ చేయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. సూచనలు అమలు చేయడం ద్వారా కొత్తగూడెం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటాయని ఆశిస్తున్నారు.

# హైదరాబాద్ మలక్పేట్ వికలాంగుల సంక్షేమ భవన్ లో ఎన్ పి ఆర్ డిఇండియాప్రతినిధులు...





ప్రజా గొంతుక డెస్క్ (జూన్ 13 ):వికలాంగులకు ఉపకరణాల పంపిణీలో 40 శాతం నుండి జీవో ఇవ్వడం మంచి శుభపరిణామమని అలాగే ఏ రంగంలో అయినా ఉదాహరణ ఇందిరమ్మ ఇండ్లలో 5% వికలాంగులకు కేటాయిస్తామని మాట ఇవ్వడం జరిగింది. ఉపకరణాలను అప్లికేషన్ చేసేటప్పుడు సాంకేతిక లోపం వల్ల వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యను వికలాంగుల సహకార సంస్థ డైరెక్టర్ శైలజ మేడంకీ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ దృష్టికిఈ విషయాన్ని ఎన్ పి ఆర్ డి ఇండియా జాతీయ అధ్యక్షుడు తుడుం రాజేందర్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ధైనంపల్లి మల్లికార్జున్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. మరియు అన్ ఎంప్లాయిమెంట్ నోటరీ మరియు ఇన్కమ్ సర్టిఫికెట్ల గురించి కూడా ఆలోచించి డేటు ఈ నెల 18 వరకు కాకుండా కనీసం మరో 25 రోజులు పెంచాలని కోరారు. దానికి సానుకూలంగా స్పందిస్తూ డేట్ పొడిగించే అవకాశం గురించి పునరా లోచిస్తామని డైరెక్టర్%ఏ% చైర్మన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జగ్రిపోతుల నరసింహులు చేర్యాల మండల మహిళా అధ్యక్షురాలు అండాలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.



# విత్తన శుద్ధి తో కంది పంటలో ఎండు తెగుల నివారణ

ప్రదర్శన క్షేత్రం నిర్వహించినవ్యవసాయ విస్తిర్ణాధికారి సంతోష్

ప్రజగొంతుక న్యూస్ కంగ్టి కంది పంటకి తీవ్రంగా నష్ట పరిచే ఎండు తెగులు ఒకసారి పంటకి సోకితే తర్వాత ఎంత ఖరీదైన మందులు పిచికారీ చేసిన లాభం ఉండదు అందుకే ఈ యొక్క ఎండు తెగుల నివారణకు ట్రైకోడెర్మ విరిడే అనే జీవ శిలింద్ర నాశిని తో కంది పంట విత్తన శుద్ధిపై ఏఈఓ సంతోష్ ఈ రోజు నాగూర్ బి గ్రామ రైతుల పంట పొలాల వద్ద ప్రత్యక్షంగా ప్రదర్శన క్షేత్రాన్ని నిర్వహించారు. కంది పంటఒక కిలో విత్తనానికి 10 గ్రాముల వరకు ట్రైకోడెర్మ విరిడ్ జీవ శిలీంద్ర నాశిని తో విత్తన శుద్ధి చేసి రైతులకు ప్రదర్శించారు, విత్తన శుద్ధి విత్తనాలను ఎండు తెగులు వ్యాధి నుండి ఎలా రక్షిస్తుందో మరియు వ్యవసాయ దిగుబడిని పెంచడానికి ఎలా సహాయపడుతుందో కూడా ప్రదర్శనలో చర్చించారు. ట్రైకోడెర్మాతో విత్తన శుద్ధి మొలకెత్తే విత్తనాలను మరియు మొలకలను నేలలోని హానికరమైన సూక్ష్మజీవుల నుండి రక్షిస్తుంది. ఇది ప్రారంభ మరియు ఏకరీతి పెరుగుదలకు కూడా సహాయపడుతుంది. అని రైతులకు వివరించారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం14 జూన్2025



# మద్దెలబండ తాండలో అక్షరాభ్యాస కార్యక్రమం

ప్రజా గొంతుక ప్రతినిధి (మల్దకల్)మల్దకల్ మండలంలోని మద్దెల బండ తాండా లోని ప్రాథమిక పాఠశాల నందు నేడు బడిబాట కార్యక్రమంలో భాగంగా అక్షరాభ్యాస కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జి సురేష్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.విద్యార్థినీ, విద్యార్థులచేత అక్షరాభ్యాసం చేయించారు. తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పై శ్రద్ధ వహించాలని , ప్రతి రోజూ పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వీరేష్ బాబు, జగదీష్, అంగన్వాడీ టీచర్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు బిజెపిలో ఎంపీ సమక్షంలో చేరికలు.

### ఉంటాయని తెలిపిన మండల అధ్యక్షులు పెద్దపులి రవి.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 13:మెదక్ జిల్లా. శివంపేట మండలంలో, పెద్ద గొట్టుముక్కుల గ్రామంలో శనివారం రోజున మీరు పార్టీలకు చెందిన నేతలు మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవిని రఘునందన్ రావు సమక్షంలో చేరికలు ఉంటాయని మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి తెలిపారు. స్థానిక సంస్థల ఎలక్షన్ల నేపథ్యంలోనే చేరికలు ఉన్నట్లు తెలుస్తుంది. కావున మండలంలోని భారతీయ జనతా పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మండల పార్టీ అధ్యక్షుడు పెద్దపులి రవి అన్నారు



## ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాబ్యాసం కార్యక్రమం

గండీడ్ జూన్ 13 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతిలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులచే సామూహిక అక్షరాబ్యాసం చేయించడం జరిగింది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి, ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య,బి.మల్లేష్, కె.వెంకటయ్య,కె.సికిందర్, కె. తుకారం మరియు గ్రామ నాయకులు గొడుగు కొండయ్య, దాసరి కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ పెంటయ్య,బి.రాములు తదితరులు పాల్గొన్నారు.

## అంటురోగాల బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 13,వ వార్డు పద్మశాలి కాలనీలో మున్సిపల్ కమిషనర్ నరసింహా రెడ్డి వైద్య సిబ్బందితో మెడికల్ ఆఫీసర్ కాటం రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ మధుమోహన్, మరియు ఆశ వర్కర్లు మున్సిపల్ అధికారులతో కలిసి కాలనీ తిరుగుతూ కాలనీవాసులు తమ ఇండ్ల లోని చెత్తను తడి చెత్త పొడి చెత్త గా మీరు చేసి స్వచ్ఛ ఆటో కు మాత్రమే ఇవ్వాలనీ, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, డెంగ్యూ మలేరియా,అంటు రోగల బారిన పడకుండా తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలియజేయుచు మన ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకుందాం. పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరము నందు ఉదయం11:30గంటలకు మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య పరీక్షల శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి కార్మికులకు తగు సూచనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి,శానిటేషన్ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్ ఈఈ రేణు కుమార్, వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విమాన ప్రమాద ఘటన మృతులకు ప్రగాఢ సంతాపం,మహేందర్.




(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ).అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటన తీవ్రంగా కలిచివేసిందని, విమాన ప్రమాద ఘటన మృతులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశార ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు మాట్లాడుతూ అహ్మదాబాద్ విమానాశ్రయం నుండి లండన్‌లోని గాట్విక్‌కు వెళ్తున్న ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం, ఏ వన్-171 టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయిందనీ, ఈ ఘటనలో సిబ్బందితో సహా 242 మందితో ప్రయాణిస్తున్న ఈ విమానం విమానాశ్రయ సమీపంలో ఉన్న వైద్య కళాశాలలోకి దూసుకెళ్లి కూలిపోయిందని, బిల్డింగ్ లో ఉన్న డాక్టర్లు కూడా చనిపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఈ ప్యాసింజర్ విమానం భారత్ లోని అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయిందని సాంకేతిక కారణాలవల్ల ఈ సంఘటన జరిగి ఉండవచ్చని ఇంత పెద్ద ఘటన జరగడం భారతదేశాన్ని కాకుండా యావత్తు ప్రపంచాన్ని విషాదంలో ముంచిందని పేర్కొన్నారు. భారత ప్రయాణికులతో పాటు వివిధ దేశాలకు చెందిన ప్రయాణికులు మృత్యువుపాలు కావడం ప్రజలు అందరినీ కంటతడి పెట్టిస్తుందని పేర్కొన్నారు. ఈ విమాన ఘటనపై నిర్దిష్టమైన వేగవంతమైన దర్యాప్తు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు.



# ఇందిరమ్మ రాజ్యంతోనే పేదల సొంతింటి కల నెరవేరుతుంది.

ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేసిన నవీన్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 13: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని ఇందిరమ్మ లబ్ధిదారులు 40 కుటుంబాలకు శుక్రవారం రోజున ప్రొసిడింగ్ పత్రాలు పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సొంత స్థలం ఉండి ఇంటి నిర్మాణం చేపట్టాలనుకునే లబ్ధిదారులను గుర్తించి మండల కేంద్రానికి చెందిన 40 మందిని ఎంపిక చేయడంతో ఎంపికైన లబ్ధిదారుల వద్దకే వెళ్లి పత్రాలను అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి కి, చిలుముల సువాసిని రెడ్డికి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, వారాల గణేష్, బిజిలిపురం సత్తయ్య, బిచ్కుంద అంజయ్య, వజ్జ శ్రీను, ఈసారపు శ్రీనివాస్ గౌడ్, లస్కర్ ఆంజనేయులు, దావూద్,ఇసుగారి అరుణ్, దేవన బోయిన కృష్ణ, షేక్ అలీ, ప్రభు లింగం, ఆచారి, సరిగారి నారాయణ, కుంట లింగం, భరత్, షబ్బీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ కడ్తాల్ మండల కార్యశాల సమావేశం




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- నాగర్‌కర్నూల్ జిల్లా కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో బీజేపీ మండల స్థాయి కార్యవర్గ తొలి సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు దోనాదుల మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 ఏళ్ల పాలన సందర్భంగా మండల కార్యశాల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు మాట్లాడుతూ, నరేంద్ర మోదీ 2014 నుండి 2025 వరకూ దేశానికి ప్రధాని గా సేవలందిస్తూ దేశ అభివృద్ధికి మార్గదర్శకుడిగా నిలిచారని తెలిపారు. మోదీ పాలనలో అనేక పథకాలు అమలులోకి వచ్చాయని, ప్రజల శ్రేయస్సు కోసం ఆయన విశేష కృషి చేశారని అన్నారు. ప్రతి పేద కుటుంబానికి ఉచితంగా 5 కేజీల బియ్యం అందించడమన్నది మోదీ ప్రభుత్వ ఘనత అని గుర్తు చేశారు. అలాగే, లక్షలాది మహిళలకు ఉచితంగా ఎల్.పి.జి కనెక్షన్లు అందించారని, ఇది వారి ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడిందని తెలిపారు. స్వచ్ఛ భారత్ అభియాన్, ముద్రా బ్యాంక్, స్కిల్ ఇండియా మిషన్, పీఎం విశ్వకర్మ యోజన, నోట్ల రద్దు, ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు వంటి ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు మోదీ పాలనలో తీసుకున్న విధానాలుగా పేర్కొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి మోదీ పాలన విజయాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యపరిచే విధంగా కార్యాచరణ అమలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు సాయిలాల్ నాయక్, రాష్ట్ర బీజేవైఎం అధికార ప్రతినిధి కాంటెకర్ భగీరథ, రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీశైలం గౌడ్, వికలాంగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ బాలకృష్ణ గౌడ్, రాష్ట్ర నాయకులు రెడ్డి నాయక్, శంకర్ నాయక్, రవీందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పొగాకు వెంకటేష్, సంతోష్ విక్రమ్ చారి, మండల ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్, సిద్ధి, కుమార్, సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై పోరాడేదే టిడబ్ల్యూజేఎఫ్.



# ఏకగ్రీవంగా హనుమకొండ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక ప్రతినిధి/ హనుమకొండ జూన్ 13 తెలంగాణ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టిడబ్ల్యుజేఎఫ్ అండగా ఉంటుందని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షు కార్యదర్శులు మామిడి సోమయ్య బి. బసవపున్నయ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మూడవ మహాసభ జరిగింది. ఈ సభకు హనుమకొండ టీ డబ్ల్యూ జె ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు టీవీ రాజు గౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మామిడి సోమయ్య, బి బసవ పున్నయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని జర్నలిస్టులకు సంక్షేమం కోసం పాటుపడుతున్న ఒకే ఒక్క ఫెడరేషన్ టిడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని అన్నారు.టిడబ్ల్యూజే జాతీయ కార్యదర్శి ఆనందం మాట్లాడుతూ రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు అందరికీ 20 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టి డబ్ల్యూ జేయఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వివిధ సంఘ నాయకులు వెంటనే క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు.మహాసభలో హనుమకొండ టి డబ్ల్యూ జె ఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా టి.వి.రాజు గౌడ్,కార్యదర్శిగా అంతడుపుల శ్రీనివాస్, కోశాధికారిగా ఈసంపల్లి రమేష్, ఉపాధ్యక్షులుగా దామెర రాజేందర్, సంయుక్త కార్యదర్శి గా మండ రాజేష్ గౌడ్,ఈర్ల తిలక్, కార్యవర్గ సభ్యులుగా కొండ్రు దయాకర్, ఎల్లంకి జగపతిరావు, మారుపట్ల శంకర్, కే. ప్రవీణ్, డి. రవీందర్, ఏ రవికుమార్, ఎం. ఎస్. రావు, సయ్యద్ అలీ, బొల్లపల్లి రాజు లను ఏకగ్రీవంగా నియమించారు. దీనితోపాటుగా నేషనల్ కౌన్సిల్ సభ్యులు చుంచు ఐలయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బొక్క దయ సాగర్, పోలమారి గోపాల్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ అధ్యక్షులు గూడెల్లి నాగేందర్, కార్యదర్శి దాసరి విజయ్ కుమార్, కోశాధికారి బానోత్ దేవేందర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కమిటీ అధ్యక్షులుగా గిరెడ్డి అనిల్ రెడ్డి కార్యదర్శి దామర వెంకటేష్ కోశాధికారి గూగులోతు హుస్సేన్ నాయక్ నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవ పున్నయ్య ప్రకటించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## కుదబాక్షి పల్లి గ్రామంలోఇందిరమ్మ ఇండ్లకు ముగ్గుల కార్యక్రమం.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ). ఖుదభక్షపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన లబ్ధిదారురా ల, ఇండ్లకు,రామావత్ కవిత ముగ్గు పోసే కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు ఊరిపాక జంగయ్య, పందుల పాండు గౌడ్, ఎస్.కె.షబ్బీర్, పోతురాజు ఆంజనేయులు, జావిద్, గిరి, రాములు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం అందజేసిన చింతల వెంకటరామిరెడ్డి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 13:మెదక్ జిల్లా.శివంపేట మండలం,పోతులబొగుడ గ్రామానికి చెందిన పందుల శోభ మరణించడం జరిగింది.ఈ విషయం గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న ప్రజల ఆపద్బాంధవుడు శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామి రెడ్డి వారి కుటుంబానికి తన సొంత డబ్బులు అక్షరాల 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం తన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మంద ప్రవీణ్, శరభయ్య పటేల్, బిక్షపతి, కుమ్మరి నర్సింలు, మంద నర్సింలు, డప్పు నర్సింలు, గ్రామ ప్రజలు గ్రామ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసకార్యక్రమం

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ). మర్రిగూడ మండలం రామ్ రెడ్డి పల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా అడ్మిషన్లు తీసుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బిట్టు శ్రీనివాస్, ఉపాధ్యాయులు అంజయ్య, వెంకటేశ్వర్లు, రత్నకుమారి పాల్గొన్నారు.

## పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి...

మల్దకల్ మండల విద్యాధికారి జి.సురేష్,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 13 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని స్థానిక జిల్లా పరిషత్ నవత పాఠశాల మల్దకల్ నందు నేడు మండలంలోని అన్ని పాఠశాలల పారిశుద్ధ కార్మికులకు నేడు పాఠశాలల పరిశు భ్రత ,పరిరక్షణ విషయంమై తీసుకోవా ల్సిన జాగ్రత్తలపై శిక్షణ ఇవ్వడం అయినది.ఈ కార్యక్రమంలో ఆర్ పిమురళీధర్ రెడ్డి, అన్ని పాఠశాలల స్కావెంజర్లు పాల్గొన్నారు.



# మనబడి కార్యక్రమంలో కోలన్ హన్మంత్ రెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో మనబడి కార్యక్రమాన్ని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మంగా తీసుకొని తెలంగాణ ఏర్పడిన తర్వాత మొదటి సారి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ యొక్క చక్కటి కార్యక్రమం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు 127 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.శివ కుమార్ ఆధ్వర్యంలో గురుమూర్తి నగర్ పాఠశాలలో నిర్వహించారు.అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ....పాఠశాలకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను విద్యార్థులు కూర్చోడానికి బెంచులు, ప్రైవేట్ పాఠశాల ఏ మాత్రం తక్కువ కాకుండా అన్ని మౌలిక సదుపాయాలు ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు అందుబాటులోకి తీసుకుకురావడం జరిగిందని,అదే విధంగా పాఠశాల కరస్పాండెంట్ చంద్రయ్య, నాగ వాణి , రాఘవేంద్ర రెడ్డి పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు త్రాగు నీటి గురించి మినరల్ వాటర్ ప్లాంట్, బోర్వెల్,స్కూల్ షెడ్,పొద్దునే స్కూల్ ప్రేయర్ గురించి మైక్ సెట్ ఈ మౌలిక సదుపాయాలు గురించి కోలన్ హనుమంత్ రెడ్డికి కరస్పాండెంట్ కీ వినతి పత్రం ఇచ్చారు.తక్షణమే స్పందించి వారి కోరిక మేరకు సంబంధించిన అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత తొందరలో తక్షణమే అమలు చేయాలి అని ఆదేశించరు. బడిబాట కార్యక్రమంలో భాగంగా చేతుల మీదుగా చిన్నపిల్లలకు అక్షర అభ్యాసం చేయించి పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జయరాం, డివిజన్ అధ్యక్షులు గణేష్, లాయక్ , సోషల్ మీడియా కోఆర్డినేటర్ తైలం శ్రీనివాస్, మైనార్టీ అధ్యక్షులు డివిజన్ ఉస్మాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాస్కర్ రెడ్డి, ఎల్లయ్య, నయీమ్, గురుమూర్తి నగర్ సొసైటీ నుండి రాణి, హర్షద్, ఓంకార్ రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, భాస్కర్ చారి, వెంకటేష్, శ్యామ్ సుందర్, సల్మాన్, డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి రాణి, జానకి, భాగ్య, లక్ష్మి రెడ్డి, ఆరిఫ్, అప్సర్ పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాల దందా బహిరంగం!

పుస్తకాలు, యూనిఫార్మ్, షూస్ పేరిట వేలాది వసూలు
తల్లిదండ్రులపై అకారణ భారం.. విద్యాశాఖ మాత్రం మూగబోయింది! షాద్ నగర్. జూన్ 13, ప్రజా గొంతుక



తమ పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్న తల్లిదండ్రుల ఆశలపై ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు దోపిడీ దారులను నడుపుతున్న వాస్తవం వెలుగులోకి వచ్చింది. పాఠ్యపుస్తకాలు, నోటుబుక్లు, యూనిఫార్మ్‌లు, షూస్, టైలు, బెల్టులు వంటి అంశాలపై బలవంతపు కొనుగోళ్లు తప్పనిసరిగా మారాయి. స్కూల్ యాజమాన్యాల 'ఒక్కచోటే కొనాలి' హుకూమ్‌కు తల్లిదండ్రులు వణికిపోతున్నారు.కనీసం ప్రభుత్వ ధరలకు కూడా సరిపోని వసూళ్లతో వందల నుంచి వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎంఇఒ కార్యాలయం ద్వారా గుర్తింపు పొందిన పాఠశాలలు రాష్ట్ర బోర్డు పాఠ్యాంశాల పుస్తకాలను మాత్రమే బోధించాలి. కానీ ఈ నిబంధనలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయి.తల్లిదండ్రుల గోడులు ం అధికారులు మౌనంఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు పాఠ్యపుస్తకాల ధరలు ప్రభుత్వంగా రూ. 280 నుంచి 700 మధ్యే ఉంటాయి. అయితే పాఠశాలలు దాని రెట్టింపు ధరలకు పుస్తకాలు విక్రయిస్తున్నాయి. యూనిఫార్మ్ ఖర్చు కూడా రూ. 1500 దాటుతోంది. పైగా, నోటుబుక్లు, టీషర్టు, బ్యాడ్జీలు వంటి విషయాల్లో కూడా తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నారు. మౌలిక వసతులు లేకపోయినా.. ఫీజు వసూళ్లలో మాత్రం పోటీ పడుతూ దోపిడీ కొనసాగుతోంది.కాంగ్రెస్ యువజన నాయకులు మంగీలాల్ చౌహన్ దీనిపై స్పందిస్తూ ం "ఇది విద్య కాదు.. వాణిజ్యంగా మారింది. పిల్లల భవిష్యత్తు పేరిట స్కూళ్లు వ్యాపార కేంద్రాలుగా మారాయి. దీనిని తక్షణమే అరికట్టాలి" అని పేర్కొన్నారు.విక్రయాలపై ఎస్ఎఫ్ ప్రశ్నిస్తేనే అధికారులు స్పందనసాధారణ తల్లిదండ్రులు ప్రశ్నించలేరు. తమ పిల్లల్ని వేధించరేమో అన్న భయంతో నిశ్శబ్దంగా ఉంటున్నారు. ఎస్ఎఫ్, విద్యార్థి సంఘాలు లేదా రాజకీయ నాయకులు ఆందోళన చేస్తేనే అధికారులు పేరు మీద విచారణలకు వస్తున్నారు. కానీ దీని వెనుక ఉన్న పెద్ద దందా అంతేలా కొనసాగుతూనే ఉంది.తల్లిదండ్రుల విజ్ఞప్తి ం అధికారుల జోక్యం అవసరంఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు, స్థానిక ఎమ్మెల్యేలు, ఎంఇఒలు రంగంలోకి దిగాలి. విద్యను వ్యాపారంగా మలుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# భూభారతిచట్టం ద్వారా... రైతులకు మేలు యాదయ్య

రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలకు పరిష్కారం మహేశ్వరం నియోజకవర్గ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య
కాంగ్రెస్ తీసుకువచ్చిన భూభారతి రెవెన్యూ చట్టం 2025 తో రైతులకు మేలు ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము మహేశ్వరం మండలం లో భూభారతి రెవెన్యూ చట్టం సదస్సు కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ తాసిల్దార్ నవత ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినమహేశ్వరం నియోజకవర్గంమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్సిహెచ్ యాదయ్య మాట్లాడుతూ మహేశ్వరం (పోరండ్ల గ్రామం): మరియు రావిరాల గ్రామంలో రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి రెవెన్యూ చట్టం 2025 తీసుకువచ్చిందని, ఇందులో భాగంగానే భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతు భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తెలియజేశారు. మహేశ్వరం మండలం పోరండ్ల గ్రామం లో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఈ సందర్భంగా అధికారులు పూర్తి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం స్పష్టమైన చట్టాన్ని తీసుకువచ్చిందని. చాలాకాలంగా రైతులు భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. భూముల సమస్యలు ఉదాహరణకు పట్టాదారు పాసుపుస్తకంలో పేర్లు తప్పుగా నమోదు కావడం, భూ విస్తీర్ణంలో తప్పుగా నమోదు కావడం లాంటి సమస్యలతో పాటు మరెన్నో పరిష్కరించేందుకు నూతన చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. రెవెన్యూ సదస్సులలో భూమి సంబంధిత సమస్యల ఆర్జీలను తీసుకుని అధికారులు అక్కడే పరిశీలించి పరిష్కరిస్తారని . రెవిన్యూ సదస్సులను రైతులు భూ యజమానులు ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సభ్యులు మదిలాపురం పాండు పోరండ్ల గ్రామ ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు,బుడుగు రాఘవేందర్ గ్రామ శాఖ అధ్యక్షులు,తావేటి పాపయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,పెంజార్ల యాదయ్య,మహేశ్వరం మండలం ఎస్సి సెల్ జనరల్ సెక్రెటరీ,సర్వగంటి రాజు పంచాయతి సెక్రటరీ,అల్వాల మల్లేష్ ఇంద్రము కమిటీ మెంబర్,మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది,డిప్యూటీ తాసిల్దార్ నవత, ఆర్ ఐ స్వర్ణకుమారి, ,తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం14 జూన్2025

# ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు...

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి- శాంతి భద్రతల నిర్వహణ చాలా కీలక అంశం
- భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ సదస్సుల నిర్వహణ- రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం
- ఎలిగేడు మండలానికి నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలి- ఎలిగేడు మండలంలో నూతన పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం









గత పాలకులు నాశనం చేసిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ అదే సమయంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుదిల్ల శ్రీధర్ బాబు, కరీంనగర్ సుధా చైర్మన్ కే నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు లతో కలిసి ఎలిగేడు మండలంలో నూతన పోలీస్ స్టేషన్ ను ప్రారంభించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,, మండల ఏర్పాటుకు కృషిచేసిన నాయకులు ఎమ్మెల్యేగా గెలిచిన తరువాతే ఇక్కడ పోలీస్ స్టేషన్ వచ్చిందని అన్నారు. నిత్యం ప్రజలతో ఉంటూ వారి కష్టాల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేసే నాయకుడు పెద్దపల్లి ఎమ్మెల్యే గా ఉన్నారని మంత్రి అభినందించారు. ఎన్నికల సమయంలో కొంతమంది నాయకులు అకస్మాత్తుగా ప్రజలలోకి వస్తారని, ఓడిపోయిన గెలిచిన తర్వాత కనిపించరని, పెద్దపల్లి ఎమ్మెల్యే మాత్రం ఓడిపోయిన సమయంలో కూడా పూర్తిస్థాయిలో ప్రజలలో ఉన్నారని, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కూడా ప్రజలలో ఉంటూ పని చేస్తున్నారని మంత్రి ప్రశంసించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గత పాలకులు విచ్చిన్నం చేసినప్పటికీ ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని అన్నారు. గత పాలకుల సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ అదనంగా నూతనంగా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. గత పాలకులు తీసుకుని వచ్చిన ధరణి చట్టం వల్ల కేవలం పాలకుల కుటుంబ సభ్యులు మాత్రమే లబ్ది పొందారని, అనేక మంది రైతులకు కన్నీళ్లు మిగిల్చిన ధరణి చట్టాన్ని ప్రభుత్వం రద్దు చేసి భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైన భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి అధికారులు వచ్చి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని, ప్రజల నుంచి భూ సమస్యల గురించి దరఖాస్తులు తీసుకొని క్షేత్రస్థాయిలోనే వాటిని పరిష్కరిస్తారని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సు ప్రయాణం, గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంపు, పేదలకు సన్న బియ్యం పంపిణీ, 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు అందుతుందని, రాబోయే 4 సంవత్సరాల కాలంలో సుమారు 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను కట్టాలని ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ,మండలం ఏర్పాటు చేసిన 24 సంవత్సరాల తర్వాత స్థానిక ఎమ్మెల్యే కృషి ఫలితంగా నేడు పోలీస్ స్టేషన్ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి హామీ మేరకు అత్యాధునిక సదుపాయాలతో ఎలిగేడు మండలంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. సామాన్య ప్రజలకు కష్టాలను పరిష్కరించే దిశగా పోలీస్ అధికారులు నేడు విధులు నిర్వహిస్తున్నారని, గ్రామ స్థాయి నుంచి పక్కాగా శాంతి భద్రతలు నిర్వహించేలా పోలీస్ వ్యవస్థ పని చేస్తుందని మంత్రి తెలిపారు. పోలీస్ స్టేషన్ కు చాలా తక్కువ మంది రావాలని, ప్రజలు శాంతియుతంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వం ఎక్కడ ఆసుపత్రులను నిర్మించినా కూడా ప్రారంభోత్సవ సమయంలో ప్రాంత ప్రజలకు తక్కువ రోగాలు రావాలని, ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన చికిత్స అందాలని కోరుకుంటామని అదే విధంగా పోలీస్ స్టేషన్ కు రావాల్సిన పరిస్థితి ఎవరికి రావద్దని, తమ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలను సొంత చుట్టాలు వస్తే ఏ విధంగా పరిష్కరిస్తామో ఆ విధంగా పోలీస్ సిబ్బంది పరిష్కరించాలని మంత్రి సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎలిగేడు మండలానికి అత్యధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. నిరుపేదలను స్పష్టంగా గుర్తించి వారికి సంక్షేమ పథకాలు లబ్ధిదారుల ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సదుపాయాలను వసతులను ప్రజా ప్రభుత్వం మెరుగుపర్చిందని, మన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ సతీమణి ఇటీవల గోదావరిఖని జనరల్ ఆసుపత్రి లో ప్రసవించిందని ప్రభుత్వ ఆసుపత్రి ను ఉపయోగించే ప్రజలలో భరోసా కల్పించినందుకు మంత్రి జిల్లా కలెక్టర్ ను అభినందించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,,ఊమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 57వ మండలంగా 2001 సంవత్సరంలో ఎలిగేడు ఏర్పాటు కావడం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎలిగేడు పోలీస్ స్టేషన్ హామి గత పాలకులు నిర్లక్ష్యం చేసిందని, ప్రజా పాలన వచ్చిన తర్వాత శ్రీధర్ బాబు నాయకత్వంలో ముఖ్యమంత్రి ఒప్పించి నేడు ఎలిగేడు పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే మండల ఆఫీసు, తహసిల్దార్ కార్యాలయం ఏర్పాటు చేశామని, ప్రస్తుతం ప్రజా పాలనలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎలిగేడు మండల ప్రజల కోసం రాబోయే విద్యా సంవత్సరం నాటికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలనిఎమ్మెల్యే కోరారు. రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ మాట్లాడుతూ,, మన కమిషనరేట్ పరిధిలో నాలుగు నూతన పోలీస్ స్టేషన్ లను ఒకే రోజు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, స్థానిక ఎమ్మెల్యే మంత్రి వర్యుల కృషి ఫలితంగా ఇది సాధ్యమైందని అన్నారు. ఎలిగేడు మండలంలో 12 గ్రామ పంచాయతీల పరిధిలో గల 20వేల జనాభాకు ఉపయోగపడేలా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశామని, 20 కిలోమీటర్ల ఏరియా పరిధిలో పోలీస్ స్టేషన్ నడిపించుకు నేందుకు అవసరమైన పోలీస్ సిబ్బంది ఎస్ఐ సిఐలను కేటాయించామని అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలను ఎలా రిసీవ్ చేసుకోవాలి అనే దానిపై సంపూర్ణ శిక్షణ సిబ్బందికి అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్, డిసిపి కరుణాకర్, అదనపు కలెక్టర్లు డి.వేణు, జే.అరుణశ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ , ప్రజా ప్రతినిదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పిడుగుపాటుతో ఒకరు మృతి ఒకరికి గాయాలు

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 13 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం గుడూరు గ్రామానికి చెందిన కొత్త కుమ్మరి సత్యమ్మ వయసు 45 సంవత్సరాలు పిడుగుపాటుతో మృతి చెందడం జరిగింది. సత్యమ్మ భర్త శంకరయ్య, కొడుకు, కూతురు ఉన్నారు. కూతురు వివాహం జరిగినది. సంఘటన స్థలంలో ఆమెతో పాటు తన బావ అయినటువంటి శివరాజు కొడుకు శ్రీకాంత్ కు గాయాలయ్యాయి. వ్యవసాయ పొలం వద్ద వ్యవసాయ పనులు చేస్తుండగా వర్షంతో పాటు పిడుగు పడి మృతి చెందడం జరిగింది.

## అచ్చంపేట పట్టణ సమస్యలపై బీజేపీ ఆందోళన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



అచ్చంపేట పట్టణంలో వృద్ధి చెందుతున్న పలు మౌలిక సదుపాయాల సమస్యలపై బీజేపీ పట్టణ శాఖ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. బీజేపీ పట్టణ అధ్యక్షుడు గండు శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ఈ కార్యక్రమంలో నిర్వహించారు. బీజేపీ బృందం పట్టణంలోని పలు కాలనీలను సందర్శించి స్థానికుల సమస్యలను పరిశీలించింది. అనంతరం మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ ఏఈలను కలిసి మౌలిక సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రాలు సమర్పించారు. అనంతరం మండికారి బాలాజీ మాట్లాడుతూ ముఖ్యంగా ప్రభుత్వ దవాఖాన ఎదురుగా ఉన్న ఉట్ల కోనేరు రోడ్డులో వర్షాకాలంలో మురుగు నీరు రోడ్డుపై ప్రవహించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అదే ప్రాంతంలో ఉన్న ప్రైవేట్ దవాఖానల వ్యర్థాలు దుర్వాసనకు కారణమవుతున్నాయని మండికారి బాలాజీ తెలిపారు. కాలువ నిర్మాణానికి మంజూరైన పనులు ఇంకా ప్రారంభించకపోవడాన్ని మున్సిపాలిటీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వారు విమర్శించారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో బ్రిడ్జి పనులు, లింగోటం రోడ్డులో మురుగు కాలువ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. హిందూ స్మశాన వాటికలో దహన వేదికలు, నీటి వ్యవస్థ, కూర్చునే హాళ్ల నిర్మాణాలు పూర్తయినా ప్రారంభించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ దీపాల ఏర్పాటు అవసరమని కూడా వారు పేర్కొన్నారు. పట్టణంలోని అనేక కాలనీల్లో మురుగు కాలువలు, సీసీ రోడ్లు వంటి మౌలిక సదుపాయాల కొరత ఉందని, వెంటనే చర్యలు తీసుకోకపోతే బీజేపీ పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతుందని నాయకులు హెచ్చరించారు. ఈ ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పి. మంగ్యా నాయక్, మండికారి బాలాజీ, రంగినేని రవీందర్, చందూలాల్, శివచంద్ర, బయ్య రాజు, భూపని మధు, అమర్, మన్నాన్ తదితరులు పాల్గొన్నారు.

శనివారం14
జూన్2025

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రైతే రాజు విత్తనంతోనూ, భూమితోనూ ఒక్కటైన అన్నదాతకు చట్టబద్ధ రక్షణ, భరోసా...

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 13 (ప్రజా గొంతుక):**



రైతులు ఎదుర్కొంటున్న పత్తి విత్తనాల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా,కంపెనీలపై నియంత్రణతో పాటు రైతుల హక్కులను బలపరిచే కొత్త విత్తన చట్టం త్వరలో అమలులోకి రానుందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధ్యక్షతన విత్తన పత్తి పంటకు సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించేందుకు, సమస్య పరిష్కారానికి అభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు, రైతుల ప్రతినిధులు, సీడ్ ఆర్గనైజర్స్, కంపెనీల ప్రతినిధులు వారి వారి అభిప్రాయాలు కమిషన్ కు వివరించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో రైతులు శ్రమతో సాగు చేస్తున్న పత్తి పంట దేశీయంగా మాత్రమే కాకుండా చైనా వంటి దేశాలకు పోటీ ఇవ్వగల స్థాయిలో ఉందని, ఇది రాష్ట్ర గర్వకారణమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు పలు పథకాలు, కొత్త విధానాలను అమలుచేస్తుండటం రైతుల సంక్షేమానికి నిదర్శనమని అన్నారు. గద్వాలలో పత్తి విత్తనాల సమస్యలు తీవ్రంగా ఉండటంతో, కమిషన్ క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుల సమస్యలు నేరుగా తెలుసుకోవడానికి ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు.రైతులు పత్తి విత్తనాలు ఫెయిల్,అధిక వడ్డీ రేట్లతో అప్పుల్లో కూరుకుపోతూ ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి తీవ్రంగా బాధించేదిగా ఉందని తెలిపారు. రైతుల శాశ్వత రక్షణ కోసం కొత్త విత్తన చట్టాన్ని ప్రభుత్వం 15%-%20 రోజుల్లో తీసుకురాబోతుందని, ఇది విత్తన కంపెనీలపై నియంత్రణతో పాటు రైతుల హక్కులకు రక్షణ కల్పించనుందని చెప్పారు. గతంలో ధరణి చట్టం వల్ల భూముల సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో, నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం భూభారతి చట్టం ద్వారా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకువచ్చిందని, ఇదే విధంగా విత్తన చట్టం కూడా రైతులకు మేలు చేసే విధంగా రూపొందిం చబడుతోందని తెలిపారు. వ్యవసాయ రంగంలో మహిళలకు ఎదురుపడుతున్న సమస్యలను కూడా పరిగణలోకి తీసుకుంటామని, మహిళ రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా అన్ని విధాలుగా న్యాయం చేస్తామని అన్నారు. ములుగు జిల్లాలో మొక్కజొన్న సమస్యపై కమిషన్ స్పందించి న్యాయం చేసిందని గుర్తుచేశారు. గద్వాలలో విత్తనాల నాణ్యత, సరఫరా, కంపెనీల బాధ్యతపై స్పష్టత ఉండేందుకు రైతులకు మధ్యవర్తు లతో సంబంధం లేకుండా నేరుగా కంపెనీలతో సంబంధం పెట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వడ్డీ వ్యాపారం చేసే మనీ లెండర్లు లైసెన్స్‌తో పాటు ఆర్బీఐ నిబంధనల మేరకు వ్యవహరిం చాలని,లావాదేవీలపై కాలానుగు ణంగా ఆడిట్ జరపాలని అధికారులను ఆదేశించారు. అన్నదాతే దేశానికి వెన్నెముక అని, రైతే రాజు అనే సత్యాన్ని గుర్తుపెట్టుకొని ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు అండగా నిలుస్తుందని తెలిపారు.కమిటీ సభ్యులు కెవి నర్సింహా రెడ్డి మాట్లాడుతూ, సీడ్ పత్తి విషయంలో ఆర్గనైజర్లపై రైతులకు నమ్మకం లేకపోవడం వల్ల అందరికీ నష్టం జరుగుతుందని అన్నారు.ఆర్గనైజర్లు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచిస్తూ, త్వరలోనే కొత్త చట్టం ద్వారా ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందుబాటులోకి వస్తుందని చెప్పారు.కమిటీ సభ్యులు సునీల్ కుమార్ మాట్లాడుతూ, 2005 లో ఏర్పాటు చేసిన ఒప్పంద వ్యవసాయ చట్టం ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. రైతుకు నష్టం వాటిల్లినప్పుడు కంపెనీ భరించాల్సిన రిస్కును రైతులు భరించడం ఇబ్బందికరంగా ఏర్పడిందన్నారు. భూమి హక్కు ప్రతి ఒక్కరికి తెలుసుండాల్సిన అవసరం ఉందన్నారు.దేశంలో 60%-%70% ప్రజలు వ్యవసాయంపై ఆధారపడగా,దానికి సంబంధించి 50కి పైగా చట్టాలు ఉన్నాయని, వాటిపై రైతులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం భూమి,విత్తనం, మార్కెట్ రంగాల్లో అభివృద్ధి కోసం కొత్త చట్టాలు తీసుకొచ్చి రైతులకు మేలు చేకూరుస్తుందని తెలిపారు. ఇప్పటికే భూభారతి చట్టం అమల్లోకి వచ్చినట్లే, విత్తన చట్టం కూడా త్వరలో అమలులోకి వస్తుందని అన్నారు.జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ, రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందన్నారు. రైతుల అభిప్రాయాలను తెలుసుకున్న విధంగా పరిష్కరించే దిశగా ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. జిల్లాలో పత్తి విత్తనాలే ప్రధాన ఆదాయ మార్గం కావడంతో సుమారు 30 వేల ఎకరాల్లో సాగు కొనసాగుతూ 40 వేల మంది రైతులు విత్తన ఉత్పత్తి చేస్తున్నారని తెలిపారు.అందుకే ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొత్త విధానాలు, చట్టాలు రూపొందించే పనిలో ఉన్నదని తెలిపారు.రైతుల నుంచి సూచనలు స్వీకరించి,వాటిని పాలసీ మేకింగ్‌లో భాగంగా తీసుకుం టామని పేర్కొన్నారు. జిల్లాలో విత్తనాల సమస్యలపై పూర్తి అవగాహనతో సమీక్ష చేసి, క్రమపద్ధతిలో తీసుకెళ్లే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.కంపెనీల నుంచి స్పష్టమైన డేటాను సేకరించి, ఫెయిల్యూర్ అయిన విత్తనాలపై పూర్తి నివేదిక సమర్పిస్తామని తెలిపారు.మనీ లెండింగ్ యాక్ట్, ఒప్పందాలపై స్పష్టత కోసం ఎస్ఓపీ తయారుచేసి తగిన చర్యలు తీసుకుంటామని,రైతుల శ్రేయస్సే లక్ష్యంగా అన్ని విధాలుగా కృషి చేస్తామని అన్నారు. అనంతరం కమిషన్ చైర్మన్ వివిధ సమస్యలపై బాధితుల సమస్యల పరిష్కారంపై వినతి పత్రాలను సేకరించారు.అంతకు ముందు పుటన్‌పల్లి గ్రామంలో పత్తి విత్తనాల పంటలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులను నేరుగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్డీఓ అలివేలు,కమిటీ సభ్యులు రాములు నాయక్, సునీల్ కుమార్, రాంరెడ్డి గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్, కేవీ.నర్సింహా రెడ్డి ,మారికంటి భవాని, అలంపూర్ మాజీ శాసన సభ్యులు సంపత్ కుమార్,జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, జిల్లా అధికారులు, సీడ్ పత్తి ఆర్గనైజర్లు, కంపెనీ ప్రతినిధులు, రైతులు, రైతు సంఘాలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారి ఆశీస్సులతో అభివృద్ధిపథంలో శ్రీకాంత్ గౌడ్

**వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ కుటుంబం పుట్టినరోజు సందర్భంగా తిరుపతికి ప్రయాణం %-% ఎమ్మెల్యే ఆకాంక్ష**

**తిరుపతి, జూన్ 13 (ప్రజా గొంతుక గొంతుక:**

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగొని శ్రీకాంత్ గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని శుక్రవారం నాడు దర్శించుకున్నారు. శ్రీకాంత్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా స్వామివారి దివ్య దర్శనం పొందడం ప్రత్యేకంగా నిలిచింది.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనాలు అందించారు. అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ "తిరుమల శ్రీవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ మనపై ఉండాలి. శ్రీకాంత్ గౌడ్ ఒక యువ నాయకుడిగా మంచి ప్రజాదరణ పొందుతున్నాడు. ఆయన రాజకీయంగా మరింత ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా" అని అన్నారు.శ్రీకాంత్ గౌడ్ కూడా తన భావోద్వేగాలను పంచుకుంటూ "పవిత్రమైన ఈ తిరుమల క్షేత్రంలో పుట్టినరోజు సందర్భంగా స్వామివారిని దర్శించడం నాకు జీవితాంతం గుర్తుండిపోయే ఘట్టం. ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజేంద్ర ప్రసాద్ గౌడ్, రవీందర్ రెడ్డి, ఎం. బోజి రెడ్డి, అనేగొని శ్రీధర్ గౌడ్, చంద్రన్ గుట్ట శ్రీనివాస్, ఎం. ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు విద్యాసౌభాగ్యం

**పాఠ్య పుస్తకాలు, నోటుబుక్స్, యూనిఫార్మ్ల పంపిణీ చేసిన మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి అక్షరాభ్యాస కార్యక్రమంలో విద్యార్థులతో మమేకమైన నేత కేశంపేట, జూన్ 13 (ప్రజా గొంతుక)**



రంగా రెడ్డి జిల్లా):విద్యలేనిది వికాసం కాదని, విద్యే సమాజాభివృద్ధికి బలమైన ఆయుధమని పేర్కొంటూ, కేశంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థుల కోసం ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోటుబుక్స్, స్కూల్ యూనిఫార్మ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పాఠశాల ఆవరణను పండుగ వాతావరణంగా మార్చింది.ఈ సందర్భంగా విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ "చదువు ఒక చిన్నారి హక్కు. గ్రామీణ ప్రాంతాల ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు ఎక్కువగా వెనుకబడిన తరగతులకు చెందినవారే. వారికీ సమర్థవంతమైన విద్యను అందించాలంటే ప్రాథమిక వనరులు, పుస్తకాలు, ప్రోత్సాహం, శ్రద్ధ అవసరం. ఈ చిన్న సహాయం వాళ్ల భవిష్యత్తులో మార్పునకు దోహదపడాలని ఆశిస్తున్నాను," అని పేర్కొన్నారు.అలాగే, "ప్రభుత్వ పాఠశాలల్లో పరిస్థితులు బాగా మారుతున్నాయి. ఉపాధ్యాయులు ఎంతో నిబద్ధతతో విద్యను అందిస్తున్నారు. వారిని గుర్తించాల్సిన అవసరం ఉంది," అని అన్నారు.రాజకీయ నాయకులు కేవలం పదవిలో ఉన్నపుడే కాదు, పదవికి ముందు, తర్వాత కూడా ప్రజల అవసరాల పట్ల సమర్థవంతమైన సేవా దృక్పథంతో ముందడుగు వేయాలని విశాల శ్రవణ్ రెడ్డి హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రశేఖర్, ఇంచార్జి ఎంపీడీఓ కిష్టయ్య, క్లస్టర్ హెడ్‌మాస్టర్లు విద్యావతి, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు సీతారాం, అపర్ణ, స్వప్న, లోకేశ్వరి, మాజీ సర్పంచులు శ్రీధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, స్థానిక నాయకులు కర్ణాకర్ రెడ్డి, అనసూయ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దివ్య సింగ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి విద్యావతి, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యా సంరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.విద్యార్థులు కూడా తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, విశాల శ్రవణ్ రెడ్డి గారిని కృతజ్ఞతలతో సత్కరించారు.

పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ హెలిపాడ్ వద్ద శుక్రవారం రెవెన్యూ ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష





## హైదరాబాద్ ఇంటర్నేషనల్ స్కూల్ ని ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే ..బత్తుల లక్ష్మారెడ్డి

(ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) షేక్ షాకీర్: (మిర్యాలగూడ) నల్గొండ జిల్లా బ్యూరో:జూన్: 13



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రెడ్డికాలనీ వి కే కోగంటి ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇంటర్నేషనల్ స్కూల్ ని ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,ఇట్టి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి ,రెడ్డి కాలనీ మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు , టిఆర్ఎస్ ఎంఎ జిల్లా ప్రధాన కార్యదర్శి గాదె రవీందర్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు శ్రీపతి శ్రీనివాస్, మారుతి అమరేందర్ రెడ్డి , బచ్చు హరినాథ్ తదితరులు పాల్గొన్నారు అని కరస్పాండెంట్ వంశీకృష్ణ , హెచ్ఎం వెంకట్ తెలియజేశారు .

## కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదవారి ఇంటి కల నెరవేరిన వేళ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో ఉన్న తాళ్లసింగారం గ్రామం ఒకటో వార్డు లో మునుగోడు ముద్దుబిడ్డ ప్రజా నేత శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సుర్వి బాలమని పులిరాజు కు ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు మంజూరైన సందర్భంగా భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కృష్ణ గ్రామ ప్రధాన కార్యదర్శి మట్టపల్లి శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ మందారి మార్కు దొనకొండ కిష్టయ్య సర్వెల్లి మారయ్య ముద్దం రాజేష్ గౌడ్ బొంగు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం...

# మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

- 1000 అదనపు ఇందిరమ్మ ఇండ్లు బఫర్ జాబితా కింద లబ్ధిదారులను ఎంపిక చేయాలి- అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు
- పెద్దపల్లి జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్ని లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం







పార్టీలు రాజకీయాలకతీతంగా పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుదిల్ల శ్రీధర్ బాబు, కరీంనగర్ సుధా చైర్మన్ కే నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, లతో కలిసి పెద్దపల్లి జిల్లాలో పర్యటించి ఎలిగేడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నూతన పోలీసు స్టేషన్ కార్యాలయం, సమీకృత కలెక్టరేట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద ఏర్పాటుచేసిన మహిళా పోలీస్ స్టేషన్ లను ప్రారంభించారు. పెద్దపల్లి పట్టణంలో సమీకృత మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం చందపల్లి రాంపల్లి గ్రామంలో నిర్మించిన 466 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. చందన్ పల్లి గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,, ప్రజలతో సత్సంబంధాలు ఉంటూ సంక్షేమం కోసం కృషి చేసే నాయకుడు పెద్దపెల్లి ఎమ్మెల్యే మాత్రమేనని అన్నారు. సన్న బియ్యం లో పురుగులు ఉన్నాయని కొందరు రాజకీయాల కోసం తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలు అటువంటివారిని ఇసడించు కుంటున్నారని మంత్రి పేర్కొన్నారు. గత పాలకుల హయాంలో పేదల కోసం ఇల్లు నిర్మించ లేదని వారి కోసం మాత్రం పెద్ద పెద్ద భవనాలు కట్టుకున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు.రాజకీయాలకతీతంగా నిరు పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చే చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. కక్ష సాధింపు చర్యలకు తమ ప్రభుత్వం దూరంగా ఉంటుందని గత ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారుల పేర్లు మార్చకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మౌలిక వసతులు కల్పించి అందిస్తున్నామని అన్నారు.గత పాలకులు తీసుకుని వచ్చిన ధరణి చట్టం వల్ల కేవలం పాలకుల కుటుంబ సభ్యులు మాత్రమే లబ్ధి పొందారని, అనేక మంది రైతులకు కన్నీళ్లు మిగిల్చిన ధరణి చట్టాన్ని ప్రభుత్వం రద్దు చేసి భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైన భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి అధికారులు వచ్చి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని, ప్రజల నుంచి భూ సమస్యల గురించి దరఖాస్తులు తీసుకొని క్షేత్రస్థాయిలోనే వాటిని పరిష్కరిస్తారని అన్నారు. రైతన్నలకు 21 వేలకోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో నిర్మాణం ప్రారంభించి అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేసి పట్టాలు అందించాలని, బ్యాలెన్స్ పనులు మౌలిక వస్తువుల కల్పనకు అవసరమైన నిధులను మంజూరు చేసి వాటిని పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం 1000 ఇండ్లు బఫర్ క్రింద అదనంగా లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని మంత్రి జిల్లా కలెక్టర్ కు సూచించారు. మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ,,టెయిల్ ఎండ్ ప్రాంతాలకు సాగునీరు అందుతుందంటే పెద్దపల్లి ఎమ్మెల్యే కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు చేసి పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని అన్నారు. అర్హత ఉండి ఇండ్లు రానివారు ఎవరు ఆందోళన చెందవద్దని, రాబోయే దశలలో మరిన్ని ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. గత ప్రభుత్వం మధ్యలో వదిలిపెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా 7 కోట్ల రూపాయలతో త్రాగు నీరు, సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సరఫరా వంటి మౌలిక వసతుల కల్పన పనులు పూర్తి చేసామని చెప్పారు. మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం, 200 కోట్లతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఇండియా గురుకులాల నిర్మాణం,ఆరోగ్యశ్రీ పరిధి 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,, 2023 ఎన్నికల కంటే ముందే 450 మంది లబ్ధిదారులను డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో కోసం నిర్ణయించామని, అక్కడ మౌలిక సదుపాయాలు లేని కారణంగా గత 18 నెలల కాలంగా లబ్ధిదారులు ఇండ్లలో వెళ్లలేకపోయారని, ప్రభుత్వ ఆదేశాల మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద డి.ఎం.ఎఫ్.టి, అమృత్ పథకాల కింద నిధులను వినియోగించుకొని అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించామని అన్నారు.రామగుండం పట్టణంలో కూడా 650 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ కోసం సిద్ధంగా ఉన్నాయని, అక్కడ మౌలిక వసతుల కల్పన పనులు జరుగుతున్నాయని మరో రెండు నెలల కాలంలో వాటిని పూర్తి చేసి మంత్రి సమయం తీసుకొని పంపిణీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఓదెల, శ్రీరాంపూర్ మండలాలలో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మౌలిక వస్తువుల కల్పన పనులు జరుగుతున్నాయని వాటిని పూర్తి చేసిన వెంటనే అందిస్తామని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,, 4.5 కోట్లతో సమీకృత మార్కెట్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. గతంలో ఎన్నికల ముందు హడావుడిగా పూర్తికాని ఇండ్లకు, కరెంట్ స్ట్రీట్ లైట్ రోడ్లు, త్రాగు నీరు , డ్రైనేజీ వ్యవస్థ అంటే మౌలిక సదుపాయాలు లేకుండానే లబ్ధిదారులను ఎంపిక చేశారని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనులు కల్పించి 466 ఇండ్లు పంపిణీ చేస్తున్నమని అన్నారు. రూరల్ పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్, ఎలిగేడు మండలంలో పోలీస్ స్టేషన్ లను నేడు ప్రారంభించుకున్నామని ఎమ్మెల్యే తెలిపారు. 82 కోట్ల రూపాయలతో బైపాస్ రోడ్డు నిర్మాణ పనులకు టెండర్లు పూర్తయ్యాయని, 52 కోట్లతో 100 పడకల ఆసుపత్రి భవనం నిర్మిస్తున్నామని, ఇప్పటివరకు 34 పీలర్ల పని జరిగిందని అన్నారు. పెద్దపల్లి బస్ డిపో కల ప్రజా ప్రభుత్వం సాకారం చేసిందని, రాబోయే సంక్రాంతి నాటికి బస్ డిపో పూర్తవుతుందని అన్నారు.నేడు ప్రభుత్వ ఆసుపత్రులలో గణనీయంగా ప్రసవాలు జర్గుతున్నాయని, శిశువులకు ఉండే ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం డి.ఈ.ఐ.సి ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు 20 మంది చిన్నారులకు చికిత్స అందించాలని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల కంటే మెరుగ్గా ప్రభుత్వ ఆసుపత్రి పని చేస్తుందని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, నేడు పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో 4 పోలీస్ స్టేషన్ లను ఒకేసారి ప్రారంభించడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో పెద్దపెల్లి జిల్లాను ప్రథమ స్థానంలో నిలబట్టేందుకు మంత్రివర్యులు శ్రీధర్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారని , అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల అమలు చేయడం జరుగుతుందని అన్నారు. రామగుండం నగరంలో మరో తహసిల్దార్ కార్యాలయం అవసరం ఉందని , వెంటనే మంజూరు చేయాలని కోరారు. 650 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మరమ్మత్తు, మౌలిక సదుపాయాల కల్పన పనులు వేగవంతం చేయాలని, 150 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పిల్లర్ల దశలో ఉన్నాయని వాటిని కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్, డిసిపి కరుణాకర్, అదనపు కలెక్టర్లు డి.వేణు, జే.అరుణశ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ , ప్రజా ప్రతినిదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలతో కుమ్మక్కైనజిల్లావిద్యాశాఖ అధికారులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



పర్యవేక్షణ నిల్... కమిషన్లు ఫుల్ ధరావత్ సురేష్ నాయక్ జిల్లా అధ్యక్షులు సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంవిద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు నూతన అడ్మిషన్ల ప్రక్రియ ముగించుకున్నా పరిశీలన చేయాల్సిన విద్యాశాఖ అధికారులు తమకేమీ తెలియనట్లుగా పట్టింపు లేని ధోరణితో మొద్దు నిద్ర పోతున్నారని సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సేవాలాల్ సేన జిల్లా కార్యవర్గ సమావేశం లావుడియా వెంకటేష్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్యా వ్యాపారానికి పాల్పడుతూ పేద వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ఏ ఒక్క ప్రైవేట్ విద్యాసంస్థపై అధికారులు చర్యలు తీసుకునే సాహసం చేయలేకపోతున్నారని దీని అంతర్యం ఏమిటో విద్యాశాఖ అధికారులే చెప్పాలని డిమాండ్ చేశారు. ఆకాశాన్ని తాకే ఎత్తయిన భవనాలలో తరగతులు నిర్వహించడం, సురక్షిత మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం, గ్రౌండ్ సౌకర్యం లేకపోవడం, ఫైర్ సేఫ్టీ లేకపోవడం, ఫ్రీ ప్రైమరీ కి పర్మిషన్ తీసుకొని హై స్కూల్స్ నడిపిస్తున్న వైనం,తరగతి గదులలో కనీసం వెలుతురు,గాలి లేకుండా చీకటి గదులలో తరగతులను కొనసాగించడం, అర్హతలు లేని ఉపాధ్యాయులను తక్కువ జీతభత్యాలకు నియమించుకోవడం లాంటి అసౌకర్యాలను విద్యార్థులకు కల్పించి లక్షల రూపాయలు డిమాండ్ చేసినా విద్యాశాఖ అధికారులు నోరు మెదపకుండా గప్ చుప్ సంబర బుద్ధి లాగ వ్యవహరించడం బాధాకరమని వారు అన్నారు. కమిషన్లకు కక్కుర్తి పడిన అధికారుల నిర్లక్ష్యం వైఖరి మూలంగా ప్రభుత్వ బడులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మేల్కొని విద్యాహక్కు చట్టం ప్రకారం నడుచుకోని ప్రైవేటు విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకొని తమ నిజాయితీని నిరూపించుకోవాలని వారు తెలిపారు. జిల్లా కలెక్టర్లు సైతం స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు, సౌకర్యాలను పర్యవేక్షించి ప్రభుత్వానిబంధనలు పాటించని వారిపై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్.జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్.రమేష్ నాయక్.కిషన్ నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజా గొంతుక న్యూస్ కథనానికి స్పందించిన హాలియా

మున్సిపాలిటీ కమిషనర్ .....యం. రామదుర్గా రెడ్డి మున్సిపాలిటీ సిబ్బందితో మంటలు ఆర్పించిన హాలియా మున్సిపాలిటీ కమిషనర్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్:13






నల్గొండ జిల్లా :నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీహాలియా మిర్యాలగూడ హైవే బ్రిడ్జి కింద.. ప్రతిరోజు భారి స్థాయిలో ఎగిసి పడుతున్న మంటలు... దట్టమైన పొగతో వస్తూపోయే వాహనదారులకు తీవ్ర ఆటంకం కలగడం జరుగుతున్నది.. దట్టమైన పొగ రోడ్డుపై రాకతో ఆ ప్రదేశంలోనే కొన్ని ప్రమాదాలు కూడా జరిగాయి...కొంతమంది ప్లాస్టిక్ సామాను అమ్ముకునే వారే మంటలు అంటిస్తున్నట్లు ఆ ప్రదేశంలో ఉండే రైతులు తెలియపరిచారు... ఆ చోట టైర్లు, రబ్బరు, తీగలు, ఫీజులు కాల్చి అందులో వచ్చే సామాగ్రిని సమీప పాత ఇనుప కొట్టు షాపులలో అమ్ముకుంటున్నట్లు తెలియపరిచారు...వారి అవసరాలకు ఆ ప్రదేశంలో మంట పెట్టుట వలన... బ్రిడ్జి నాణ్యత లోపించే అవకాశాలు మరి ఎక్కువే ఎందుకంటే ప్రతిరోజు క్రింద మంట పెడుతున్నారు కాబట్టి...వాహనదారులకు తీవ్ర అంతరాయం...కావున దయచేసి మున్సిపాలిటీ అధికారులు ఆర్ అండ్ బి అధికారులు మరియు పోలీస్ అధికారులు తక్షణమే దృష్టి సారించి ఆ ప్రదేశములో మంట పెట్టకుండా బ్రిడ్జిని పరిరక్షించి వాహనదారులకు సుఖమైన ప్రయాణాన్ని అందించగలరని వాహనదారులు విన్నవించుకుంటున్నారు. మున్సిపాలిటీ కమిషనర్ దృష్టికి వెళ్లగానే కొద్ది నిమిషాల్లోనే స్పందించి మున్సిపాలిటీ సిబ్బందితో మంటలు ఆర్పించిన మున్సిపాలిటీ కమిషనర్ ఎం రామదుర్గారెడ్డి వార్త వచ్చిన కొద్ది నిమిషాల్లోనే స్పందించి మున్సిపాలిటీ సిబ్బందితో ఆర్పించినందుకు ప్రజలు చాలా హర్షం వ్యక్తం చేస్తున్నారు ఇకనుండి ఎవరైనా బ్రిడ్జివద్ద రబ్బరు టైర్లు,వ్యర్థాలు,ఏవైనా వేసిన మంటలు పెట్టిన చట్టరీత్యా చర్యలు తీసుకొనబడును మరియు జరిమానా విధించబడును అని మున్సిపాలిటీ కమిషనర్ ఎం.రామ దుర్గారెడ్డి తెలియజేశారు

# అమాయక హిందువులపై బనాయించిన అక్రమ కేసులను ఖండిస్తున్నాం శ్రీరాములు అందెల

బాధిత కుటుంబాలకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుంది - శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని లక్ష్మీగూడా ప్రాంతంలో బక్రీద్ మరుసటి రోజు ఆదివారం నాడు రాత్రి సమయంలో గోమాత కళేబరాలను అక్రమంగా తరలిస్తున్న డీసీఎం వాహనాన్ని అడ్డుకున్న సంఘటనకు సంబంధించి, మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి లో నివసిస్తున్న అమాయక హిందువులపై పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేసి, వారిని చంచలగూడ జైలుకు రిమాండ్‌కు పంపిన నేపథ్యంలో ఈరోజు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు , జల్ పల్లి గ్రామంలో బాధితుల కుటుంబాలను పరామర్శించేందుకు నివాసానికి వెళ్లి అరెస్ట్ అయిన హిందూ యువకుల కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యాన్ని అందించారు. ఈ కష్ట సమయంలో వారి కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, న్యాయపరమైన సహాయంతోపాటు భారతీయ జనతా పార్టీ వెంట నిలుస్తుందని హామీ ఇచ్చారు.అమాయకులను లక్ష్యంగా చేసుకుని వత్తిడి చర్యలు కొనసాగితే, కాషాయ దళం మౌనంగా ఉండదని, ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నామని పోలీస్ శాఖను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు మనోజ్, బిజెపి సీనియర్ నాయకులు గొరిగే మల్లేష్, శాంత కుమార్, నర్సింగ్ గౌడ్, సంతోష్, గొరిగే శ్రీకాంత్, శివ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, షేర్ సింగ్, హరికృష్ణ, శివ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 2025-26 విద్యా సంవత్సరం స్కూల్స్, కాలేజ్ ప్రారంభమైన నేపథ్యం లో...

హాస్టల్స్ లో మౌలిక సమస్యలు, మైనర్ రిపేర్లు పూర్తి చేయాలని, పి డి ఎస్ యు విద్యార్థి సంఘాల డిమాండ్, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 13 (ప్రజా గొంతుక):



శిథిలావస్త లో ఉన్న బిల్డింగ్స్ కూలగొట్టి నూతన భవనాలను నిర్మాణం చేయాలని, అంగార్భటాలతో ప్రారంభించిన నూతన మెనూ ను ప్రతిష్టం గా అమలు చేయాలని పిడిఎస్ యు నడిగడ్డవిద్యార్థిసంఘంఆధ్వర్యంలో గద్వాల జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన సమావేశంలో పిడియస్ యు నడిగడ్డ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్ పాషా మాట్లాడుతూ నెల పదిహేను రోజులు హాస్టల్స్ కి సెలవలు ఇవ్వడంతో గడ్డిపట్టాయి అని, బాత్రూం డోర్స్, గదులకు డోర్స్ జాలిలు ఏలాడుతు న్నాయి అని, గత సంవత్సరం ఏలకలు విద్యార్థులను కొరికిన సందర్భాలు అనేకం ఉన్నాయి అని, వచ్చే సీజన్ వర్ష కాలం కావడంతో ఈగలు దోమల తో విద్యార్థులు సీజన్ వ్యాధులు గడపాల్సిన పరిస్థితి ఏర్పడనుంది అని, ప్రారంభం లోనే మౌలిక సదుపాయాలు, మైనర్ రిపేర్లు పూర్తి చేయాలని 5 ఏళ్ల క్రితం ఇచ్చిన బెడ్స్ తుప్పు పడుతున్నాయి అని, పరుపులు పూర్తిగా పాడైపోయాయి తక్షణమే నూతన పరుపులు,బెడ్స్ ఏర్పాటు చేయాలని, శిథిలావస్త లో ఉన్న హాస్టల్స్ కి నూతన భవనాలను నిర్మాణం చేయాలని వారు డిమాండ్ చేశారు... అంగార్భటాలతో ప్రారంభించిన నూతన మెనూ ను ప్రతిష్టం గా అమలు చేయాలని, హాస్టల్స్ కి ఏఎన్ఎం డాక్టర్స్ విజిటింగ్ లు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ విద్యార్థి సంఘం నాయకులు తిరుమల్ ,సాయి కుమార్ ,వెంకటేష్ , దౌలత్, పాల్గొన్నారు.



# షెడ్యూల్ కులాల వసతిగృహంలో దరఖాస్తులకు ఆహ్వానం.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ)

. మునుగోడు నియోజకవర్గ మర్రిగూడ మండల కేంద్రంలో షెడ్యూల్డ్ కులాల వసతి గృహంలో ఎస్సీ విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు షెడ్యూల్డ్ కులాల వసతి గృహ సంక్షేమ అధికారి వరికుప్పల రాజు ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్డ్ కులాల వసతిగృహ సంక్షేమ అధికారి వరికుప్పల రాజు మాట్లాడుతూ, దరఖాస్తు చేసుకునేందుకు ఆధార్ ,కుల ,ఆదాయ ధ్రువపత్రాలు, బోనఫైడ్ ,మెమో, నాలుగు పాస్ ఫోటోలు,తీసుకొని రావాలని తెలిపారు. పూర్తి వివరాలకు కొరకు సెల్ నెంబర్ 9398616006 నందుకు సంప్రదించగలరు.



# 4 కోట్ల 20 లక్షల రూపాయలతో సమీకృత మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన.. మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

శుక్రవారం పెద్దపల్లి పట్టణంలో పర్యటించిన రాష్ట్ర హౌసింగ్ రెవెన్యూ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు 4 కోట్ల 20 లక్షల రూపాయలతో నిర్మించే సమీకృత మార్కెట్ పనులకు శంకుస్థాపన చేశారు. అంతకుముందు ఎలిగేడు మండలంలో నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్ ను మంత్రులు ప్రారంభించారు. పెద్దపల్లి సమీకృత కలెక్టరేట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా పోలీస్ స్టేషన్ లను మంత్రులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ సుధా చైర్మన్ కే నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్, డిసిపి కరుణాకర్, అదనపు కలెక్టర్లు డి.వేణు, జే.అరుణశ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ , ప్రజా ప్రతినిదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ శృంగేరి శారద పీఠం శంకరమఠం హోమంలో పాల్గొన్న సురేఖ భాస్కర్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గ రామకృష్ణ పురం డివిజన్ అల్కాపురి కాలనీ లోని లిశ్రీశ్రీశ్రీ శృంగేరి శారదా పీఠం శంకరమఠం వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన హోమంలో పాల్గొన్న రామకృష్ణ పురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి మరియు యువజన నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి ధర్మాధికారి శ్రీనివాస్ శర్మ అర్చకులు సుధాకర్ శర్మ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకుడిగా ఏకు రవికుమార్ ఏకగ్రీవ ఎన్నిక

ప్రజా గొంతుక ప్రతినిధి / పరకాల జూన్ 13 :



హనుమకొండ జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులుగా ఏకు రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగినది. శుక్రవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరిగిన జిల్లా 3వ మహాసభల్లో ఏకు రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు రవికుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ టిడబ్ల్యూజేఎఫ్ బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. పరకాల పట్టణానికి చెందిన ఏకు రవికుమార్ జిల్లా నాయకుడిగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పలు జర్నలిస్ట్ సంఘాల నాయకులు రవికుమార్ కు అభినందనలు తెలియజేశారు.

# వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 13 జూన్ 2025.

నూతన బాధ్యతలు తహసిల్దార్ దిలావర్ మహమ్మద్ అబిద్ అలీ నీ మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్, సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వరంగల్ రూరల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ దాసరి రాము.వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 13 జూన్ 2025. నూతన బాధ్యతలు తహసిల్దార్ దిలావర్ మహమ్మద్ అబిద్ అలీ నీ మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్, సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వరంగల్ రూరల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ దాసరి రాము.





# టిపిసిసి ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):ఇటీవల నూతనంగా టిపిసిసి ఉపాధ్యక్షులుగా నియమితులైన నమిండ్ల శ్రీనివాస్ ను 14 డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ ఆధ్వర్యంలో వారి నివాసం కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ....రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది రానున్న రోజుల్లో అందరికీ మంచి భవిష్యత్తు ఉంటదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ హనుమకొండ వర్కింగ్ ప్రెసిడెంట్ పులిచేరి రాధాకృష్ణ,ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు పస్తం శంకర్ ఏనుమాముల గ్రామ పార్టీ అధ్యక్షులు సౌరం చిన్ని,సుందరయ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు త్రికోవెల శీనుబాలాజీ నగర్ గ్రామ అధ్యక్షుడు కడెం కుమార్ ఎస్సార్ నగర్ యూత్ అధ్యక్షుడు పల్లకొండ చందు,సౌరం ప్రభాకర్ సౌరం అభిలాష్,కోగిల సుధాకర్,కమలాకర్,ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఏకాంబ్రాచారి,తిరుపతి,ఎండి సంధాని,ఎండి యూసుఫ్ సంగారబోయిన రాజు,ఎండి ఖాజా రేహాన్ ఖాన్,వివిధ కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా పాల్గొన్నారు



# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకుబ్ ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



నగరంలోని 41వ డివిజన్ ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ ఆవరణలో విలేకరుల సమావేశంలో వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్ మాట్లాడుతూ...ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్,సీఎం రేవంత్ రెడ్డి,టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ ప్రతిపక్ష పార్టీలు సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ఎందుకు విమర్శిస్తేలేరని అన్నారు.ఇట్టి విషయంలో భాగంగా ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు ఉచిత కరెంటు,గ్యాస్,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,ఉచిత బస్సు మరియు హామీ ఇవ్వని సన్న బియ్యం కార్యక్రమం చేపట్టడం ప్రజలల్లో సంతోషంగా భావిస్తున్నారు ప్రతి కార్యక్రమం సోషల్ మీడియా ద్వారా ఎండగట్టాలని పిలుపునిచ్చారు.గత ప్రభుత్వంలో ఎన్నడు లేని విధంగా కాంగ్రెస్ పార్టీ చేస్తుందని అన్నారు.కానీ ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రజలు దొడ్డు బియ్యంతో తింటున్నారని బాధపడుతు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని సన్నబియ్యం కార్యక్రమం చేపట్టడం సంతోషకరమని ప్రజలు హర్షం చేస్తున్నారు.వివిధ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యత కాంగ్రెస్ పార్టీకి ఉందని రాబోయే గ్రామపంచాయతీ జెడ్పిటిసి ఎన్నికలల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించి బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఉందని కష్టపడ్డ వాళ్లకు తగిన గుర్తింపు ఏఐసిసి ఇన్చార్జి మీనాక్షి నటరాజన్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పిసీసీ మహేష్ కుమార్ గౌడ్,పార్టీ కోసం కష్టపడ్డ వాళ్లను తగిన ప్రాధాన్యత పదవులు వస్తాయని అనడం చాలా సంతోషకరమని అన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.బాలచందర్,బసప్ప.
కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):






వికారాబాద్ జిల్లా కుల్కచర్ల ఉమ్మడి చౌడపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలోని విద్యార్థి 5వ, తరగతి అయాన్ హైదరాబాదులోని బోయిన్పల్లి వాటర్ స్పోర్ట్స్ క్రీడా పాఠశాలకు ఎన్నిక కావడంతో పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయులు కె.బాలచందర్,బసప్పఅభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి మండలానికి,జిల్లాకు,రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. చిన్నతనం నుంచే క్రీడలలో ఆసక్తి కనబరిచి పట్టుదలతో క్రీడా పాఠశాలకు ఎన్నిక కావడం గొప్ప విషయమని కొనియాడారు. విద్యార్థులు క్రీడలలో రాణించి ఉద్యోగరీత్యా జీవితంలో స్థిరపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గోపాల్,రాజు,చందర్,హరిప్రసాద్,పాండు, బాలరాజు,ఘంటసాల పెంటయ్య, పురుషోత్తం,హన్మ్య,బాల్య,రాజా, రాము,బాలమణి,వెంకటమ్మ, హాస్టల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రవేట్ స్కూల్స్ కు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న అధికారులు

ప్రవేట్ స్కూల్స్ అధిక ఫీజుల దోపిడి పై ఎంఈఓ కు ఫిర్యాదు
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగా రెడ్డి జిల్లా: మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో ప్రవేట్ పాఠశాలలో జరుగుతున్న అధిక ఫీజు దోపిడిని అరికట్టాలంటూ బాలాపూర్ ఎంఈఓ కృష్ణకు వినతి పత్రం అందజేసిన బీజెపి నేతలు.బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని అక్షర ఇంటర్నేషనల్ స్కూల్,లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, శ్రీ చైతన్య స్కూల్,గాయత్రి స్కూల్,లాంటి అనేక ప్రైవేట్ పాఠశాల లో దోపిడి కొనసాగుతుందని బీజేపీ బడంగ్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణా రెడ్డి తెలిపారు. ప్రవేట్ పాఠశాలలకు అడ్డు అదుపు లేకుండా ఇష్టం వచ్చినట్టు పేద ప్రజల దోచుక తింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోవడం తో పుట్టగొడుగుల ప్రవేట్ స్కూల్ పుట్టుక వస్తున్నాయని అధికారులకు ఫిర్యాదులు వచ్చిన చూసి చూడనట్టు ఇస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధనను విరుద్ధంగా వైన్స్ పక్కన ఓ ప్రైవేటు పాఠశాల వెలిసిందని దీని పై చర్యలు తీసుకోవాలని అనేక సార్లు ఫిర్యాదు చేసిన అధికారు లు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నోటీసుల పేరు తో కాలయాపన చేస్తున్నారు తప్ప చర్యలు ఎక్కడ తీసుకోవడం లేదని అన్నారు. బాలాపూర్ మండలం లో ఒక వర్గానికి చెందిన వ్యక్తులు పాఠశాలల వద్ద హిందూ అమ్మాయిని టార్గెట్స్ గా చేసుకొని వేధింపులకు గురి చేస్తున్నారని వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం బీజేపీ సీనియర్ నాయకులు, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాజీ అధ్యక్షులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్ నవారు శ్రీనివాస్ రెడ్డి వరికుప్పల వెంకటేష్ బ్యాంకు డైరెక్టర్ కళ్లెం లక్ష్మారెడ్డి మంగపతి నాయక్ అంతడుపుల మహేందర్ క్యారగారి అరవింద్ స్వీకృత్ రెడ్డి తోట రవీందర్ రెడ్డి బంగారు సుమన్ చైతన్య శివారెడ్డి కిరణ్ రాజ్ ప్రవీణ్ గౌడ్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీర్ సేన పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గా చర్లపల్లి సురేష్ గౌడ్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



ఓదెల మండలం జీలకుంట గ్రామములో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ హాజరై జీలకుంట గ్రామానికి చెందిన చర్లపల్లి సురేష్ గౌడ్ ని జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ,, అధికార పార్టీ ఇచ్చినటువంటి హామీలపైన ఎప్పటికప్పుడు నిలదీస్తూనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసేదాకా నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ తీరును ప్రజల్లో ఎండగట్టాలని పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లాలోని కేటీర్ సేన ను గ్రామ గ్రామ నా బలంగా విస్తరింపజేస్తామన్నారు. అనంతరం సురేష్ గౌడ్ మాట్లాడుతూ,, నాకు ఈ అవకాశం ఇచ్చిన జిల్లా అధ్యక్షుడు యాదవ శ్రీకాంత్ గౌడ్ కి రాష్ట్ర అధ్యక్షుడు మింగాని మనోహర్ కి కృతజ్ఞతలు తెలిపారు. బి ఆర్ ఎస్ పార్టీ ఇచ్చే ప్రతి పిలుపును విజయవంతం చేస్తూ నిరంతరం ప్రజాసమస్యలపైన పోరాటం చేస్తూనే మరొక సారి కెసిఆర్ ని మూడవసారి ముఖ్యమంత్రి చేసుకునే దిశగా కేటీర్ సేన పనిచేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రౌతు జలపతి,ఉపసర్పంచ్ కోమల్ రెడ్డి,సీనియర్ నాయకులు రమణారెడ్డి బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మరెల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రులు లేని అనాథ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 13 జూన్ 2025.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ చేసిన అనంతరం ప్రొసీడింగ్స్ కాపీ లు అందజేసిన మొగిలి వెంకటరెడ్డి.గత 35 సంవత్సరాల క్రితం తల్లిదండ్రులు కోల్పోయిన కుమారుడు గుండె చంటి ఎంతో ఇబ్బందులతో కుటుంబాన్ని పోషించుకుంటూ ఉండడానికి ఇల్లు లేక ఎంతో ఇబ్బంది పడుతున్నాడు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ,మొగిలి వెంకట్ రెడ్డి సహకారంతో, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరిగిందని, తనకు సహకరించిన అందరికీ లబ్ధిదారులు చంటి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు.



# చిన్నారులకు అక్షరభ్యాసం


కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం పీరంపల్లి గ్రామంలో ప్రాతమిక పాఠశాలలో చిన్నారులకు అక్షరభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిల్లలకు నోట్ బుక్స్ మరియు పాఠ్య పుస్తకాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలవేలు పాఠశాల సిబ్బంది మరియు సీసీ లక్ష్మి. వీబీక్ మొగులయ్య,పాఠశాల చైర్మన్ శ్రీలత జంగయ్య,గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ లు సత్యనారాయణ,రాజు,కుల్కచర్ల మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జంగయ్య,గ్రామ పెద్దలు, యువకులు,స్కూల్ స్టాఫ్ అయినటువంటి కామన్ పల్లి గ్రామానికి చెందిన అరుణ శ్రీనివాస్ టీచర్,తమ యొక్క పిల్లలను కూడా అదే స్కూల్లో జాయిన్ చేసి మండలంలో గల టీచర్లకు ఆదర్శంగా నిలిచారు.వారు మాట్లాడుతూ తమ పిల్లలను కూడా మా పిల్లల్లాగా చదువు చెప్పి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అందుకు గాను ఆ టీచర్ ను పీరంపల్లి గ్రామ ప్రజలు ఆదర్శంగా తీసుకొని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే జాయిన్ చేస్తామని వారికి హామీ ఇవ్వటం జరిగింది.



# ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి..

– జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గల్లీ నుండి ఢిల్లీ దాకా కొట్లాడిన తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని ఇస్తామని చెప్పింది కనుక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారుల గురించి ఆలోచించి ఉద్యమకారుల అందరికీ న్యాయం చేయాలని కోరారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ రెండున రాష్ట్రం రావడం గల కారణమైన ఉద్యమకారులకు మరియు ఉద్యమ సమయంలో అండగా నిలబడ్డ జర్నలిస్టులకు ఘనంగా సన్మానించాలని కోరారు,జిల్లాలో క్రియాశీలకంగా పాల్గొన్న ఉద్యమకారుల చరిత్ర పుస్తకాలలో లిఖించబోతున్నామని ఉద్యమకారుల చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలని ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.ఉద్యమకారులందరూ ఈ కార్యక్రమానికి సహకరించి , మద్దతు ఇవ్వాలని కోరారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు, శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గడ్డం వంశీ కృష్ణ మీద తమకు పూర్తి విశ్వాసం ఉందని ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం తమకు న్యాయం చేస్తుందని నమ్మకం మీద ఉన్నామని అన్నారు,ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గొల్లభామ తండాలో ఇందిరమ్మ ఇళ్లకుభూమిపూజ-కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 13 జూన్ 2025.

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు,చెన్నారావుపేట మండలంలోని గొల్లభామ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు, భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్లు ప్రతి పేదవాడి కళ నెరవేసే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణాలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదనీ, నర్సంపేట శాసనసభ్యులు సహకారంతో, గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేదవారికి చెందాలని, పేదవారి కళలు నెరవేర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లభామ తండా గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోతు బాలు నాయక్ ,ఆంబోతు స్వామి నాయక్, బానోతు బాలు నాయక్, తండావాసులు పాల్గొన్నారు.

# రైతు చట్టాల పై రైతులకు అవగాహనకార్యక్రమం నిర్వహించిన .. జిల్లా జడ్జి స్వరూప రాణి

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

ఓదెల మండల కేంద్రం లో రైతు వేదిక లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో శుక్రవారం రైతు చట్టాల పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా జడ్జి స్వరూప రాణి మాట్లాడుతూ,, రైతు సోదరులు, ప్రజలు అందరూ చట్టాల అవగాహన కలిగి ఉండాలి అని అన్నారు. చట్టాల పై అవగాహన ద్వారా నేర ప్రవృత్తి తగ్గడం అదేవిధంగా తొందరగా న్యాయం అందుతుంది అని అన్నారు. రైతు సోదరులు విత్తన ఎరువుల పురుగు మందుల చట్టాల పై అవగాహన కలిగి ఉంది నాణ్యమైన విత్తన ఎరువుల పురుగు మందులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి వ్యవసాయ డివిజన్ ఏ డి ఏ శ్రీనాథ్ మండల వ్యవసాయ అధికారి భాస్కర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఏ ఈ వో సంధ్య అడ్వకేట్స్ రైతులు పాల్గొన్నారు.






RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మావోయిస్టులతోచర్చలు జరపాలి

## ఆపరేషన్ కగార్ ను ఆపేయాలి సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి

**ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):**




ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం సిపిఐ జిల్లా కార్యాలయం తమ్మెర భవన్ లో జరిగిన వామపక్ష పార్టీలు ప్రజాసంఘాల సమావేశానికి న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శిరాచర్ల బాలరాజు అధ్యక్షత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో కేంద్ర ప్రభుత్వాలు అనేక సందర్భాల్లో వేర్పాటు వాదులతో,ఉగ్రవాదులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించుకున్న దాఖలాలు అనేకం ఉన్నాయని,కానీ నేటి మోడీ ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపకుండా మావోయిస్టులను వచ్చే మార్చి కల్లా అంతం చేస్తామని ప్రకటించడం సమంజసం కాదని హింసకు హింస పరిష్కారం ఎన్నటికీ కరెక్ట్ కాదని అన్నారు.మావోయిస్టులు ఆదివాసీలు తమ అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్నారని అడవుల్లోని ఖనిజ నిక్షేపాలను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు మావోయిస్టు లు,ఆదివాసీలు అడ్డుగా ఉన్నారనే కారణం తోనే ఈ ఆపరేషన్ కగార్ అని అన్నారు,అన్ని పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి మావోయిస్టు లతో మేధావుల సమక్షంలో శాంతి చర్చలు జరిపి దేశంలో శాంతిని నెలకొల్పాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదని మోడీ ప్రభుత్వం గుర్తించాలని కోరారు.మావోయిస్టుల పేరుతో చంపుకుంటూ పోవడం వల్ల సమస్యను ఎప్పటికీ పరిష్కరించలేరని,దానికి చర్చలే మంచి పరిష్కార మార్గమని తెలుసుకోవాలని గత అనుభవాలు మనకు తెలియపరుస్తున్నాయని అన్నారు.లేదంటే వామపక్ష పార్టీలు ప్రజా సంఘాలు ఐక్యంగా ప్రజలందరినీ ఐక్యం చేసి తగిన విధంగా గుణపాఠం చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈనెల 14 వ తేదీన ఆపరేషన్ కగార్ ను నిలిపేయాలని డిమాండ్ చేస్తూ వరంగల్ రైల్వే స్టేషన్ నుండి ఉదయం 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ నుండిప్రదర్శన అనంతరం ధర్నా ఉంటుందని అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వలదాసు దుర్గయ్య,సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి,సిపిఐ( ఎం ఎల్ )న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గంగుల దయాకర్,ఎం సి పి ఐ (యు) నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, భారత్ బచావో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం వెంగల్ రెడ్డి,తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు జనగాం కుమారస్వామి,ఏ ఐ డి ఎస్ ఓ నాయకులు కె సురేష్, పౌర హక్కుల సంఘం ఉమ్మడి వరంగల్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి బి.ఎస్ పాని,ఆర్ ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లందాసు కుమార్,అరుణోదయ నాయకులు బుల్లెట్ వెంకన్న,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి ఉపాధ్యక్షులు నమిండ్ల శ్రీనివాస్ ను

# కలిసిన కలకోట్ల యాకుబ్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

ఇటీవల నూతనంగా టిపిసిసి ఉపాధ్యక్షులుగా నియమితులైన నమిండ్ల శ్రీనివాస్ ను 41వ డివిజన్ వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్ ఆధ్వర్యంలో వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ....రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది.రానున్న రోజుల్లో అందరికీ మంచి భవిష్యత్తు ఉంటదని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# మిర్యాలగూడ పట్టణంలో లోటస్ హాస్పిటల్ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి.మరియుయాదవ సంఘం నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: (మిర్యాలగూడ)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూన్:13

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో లోటస్ హాస్పిటల్ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి.మరియుయాదవ సంఘం నాయకులుచింతల చెరువు లింగయ్య యాదవ్, చేగొండి మురళీ యాదవ్, ఎర్రయ్య యాదవ్, శ్రీనివాస్, కృష్ణ, మరియు మాజీ జడ్పిటి సీ జటంగి వెంకట నరసయ్య యాదవ్, లక్ష్మమ్మ,,,, ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జానారెడ్డిని నాయకులు శాలువాతో సత్కరించడం జరిగింది



# జిల్లాలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

నాగర్ కర్నూలు జిల్లా జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-



ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా 8వ రోజు నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న 560 ప్రాథమిక పాఠశాలలు, 125 ప్రాథమికోన్నత పాఠశాలల్లో నూతనంగా ఒకటో తరగతిలో నమోదైన దాదాపుగా 4000 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని విజయవంతం నిర్వర్తించడం జరిగిందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలలకు వచ్చిన చిన్నారులతో మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు నూతన విద్యార్థులకు స్వాగతం పలికి అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారని డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా పండగ వాతావరణం జరిగిందని తెలిపారు.ఉపాధ్యాయులు తమ ఒడిలో చిన్నారులను కూర్చోబెట్టి అక్షరాలు దిద్దించే కార్యక్రమాలను విరివిగా నిర్వహించారని తెలిపారు.అంగన్వాడీల నుండి 5000 మంది చిన్నారులు ప్రభుత్వ పాఠశాలలకు రానున్నరని బడి ఈడు పిల్లలందరినీ గుర్తించి బడిలో చేర్చే కార్యక్రమం ఈ నెల 19వ తేదీ వరకు కొనసాగుతుందని డీఈఓ రమేష్ కుమార్ తెలిపారు.

# వలస ఆదివాసీలకు ఎస్టి సర్టిఫికెట్లు ఇవ్వాలి. బీఎస్పీ

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

ఎస్టి సర్టిఫికెట్ ఇవ్వకుండా ఆదివాసి విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేస్తే సహించం బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల కమిటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో వలస ఆదివాసులకు ఎస్టి క్యాస్ట్ సర్టిఫికెట్లు ఇవ్వాలని స్థానిక రెవిన్యూ కార్యాలయం ముందు ఆదివాసులు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాలో పాల్గొన్న బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కొండా చరణ్ మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో మమేకమై జీవిస్తున్న ఈ ఆదివాసీలను వలస అనేటువంటి పేరుతోటి ప్రభుత్వాలు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం ఎంతో అన్యాయమని అన్నారు రాజకీయ కుట్రలో భాగంగానే ఈ ఆదివాసులకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ ఆదివాసుల దగ్గర ఉన్న భూమిని లాక్కునే దానికోసం ఈ ప్రాంతం నుంచి వీరిని వెల్లగొట్టే దానికోసం కుట్రలు జరుగుతున్నాయని ఈ కుట్రలను ఎంత మాత్రం సహించబోమని అన్నారు క్యాస్ట్ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు చదువులు నాశనం అవుతున్నాయని వారి భవిష్యత్తు పాడవుతుందని వాపోయారు ఒకపక్క కోర్టులు ఈ ఆదివాసులకు అనుకూలంగా తీర్పులు ఇస్తున్నప్పటికీ కూడా స్థానికంగా ఉన్న అధికారులు స్పందించకపోవడం ఆశ్చర్యకరంగా ఉందని అన్నారు. అంతేకాకుండా కొన్ని గ్రామాలకి సర్టిఫికెట్లు ఇవ్వడం మరి కొన్ని గ్రామాలకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఉండటం వల్ల రెవెన్యూ అధికారులపై పలు రకాల అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారని రెవిన్యూ వాళ్లు ఈ పద్ధతిని మానుకోవాలని ఇస్తే అందరికీ సర్టిఫికెట్లు ఇవ్వాలని లేదా ఉన్నతాధికారుల గైడ్లైన్స్ ని స్థానిక అధికారులు పాటించాలని తెలిపారు ఎన్నికల అప్పుడు ఈ ఆదివాసులకు హామీలు ఇవ్వడం ఎన్నికల అనంతరం వెళ్లను పట్టించుకోకుండా పోవడం అనేటువంటి పరిస్థితి ఈ ప్రాంతంలో నెలకొన్నదని భవిష్యత్తులో ఈ కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు ఇప్పటికైనా ప్రభుత్వాలు ఈ ఆదివాసి బిడ్డల ఆవేదనను అర్థం చేసుకొని తక్షణమే వలస ఆదివాసులకు కుల ఎస్టీ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని తద్వారా ఈ ఆదివాసులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల ఈ ఆదివాసీల అందరిని ఐక్యం చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం ఆదివాసీలతో కలిసి స్థానిక ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేయడం జరిగింది తాసిల్దార్ మాట్లాడుతూ ఈ సమస్యకు సంబంధించి కోర్టులో విచారణ జరుగుతుందని కోర్టు నుంచి గైడ్లైన్స్ వచ్చిన తర్వాతనే సర్టిఫికెట్లు ఇస్తారని ప్రస్తుతానికి ఉన్నతాధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్తామని తద్వారా ఈ సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తామని ఇదివరకే ఇచ్చిన సర్టిఫికెట్లు పై విచారణ జరిపిస్తామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సామల ప్రవీణ్ చర్ల మండల అధ్యక్షులు కొండా కౌశిక్ ఆదివాసి గ్రామ పెద్దలు చందు జోగయ్య రామయ్య గ్రామస్తులు. తదితరులు పాల్గొన్నారు.







# రైతు సోదరులు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన పెంచుకోవాలి...

ఏడిఏ మడికొండ శ్రీనాథ్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

ఓదెల మండల కేంద్రంలోని రైతు వేదిక లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో శుక్రవారం ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి వ్యవసాయ డివిజన్ ఏ డి ఏ మడికొండ శ్రీనాథ్ పాల్గొని రైతులకు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,, రైతు సోదరులు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన పెంచుకొని ప్రకృతి వ్యవసాయ చేసుకోవాలన్నారు. గత కొన్ని సంవత్సరాల్లో వ్యవసాయ పద్ధతులూ చాలా వరకు మార్పులు జరిగాయి అని అన్నారు. పూర్వకాలం లో రైతులు సహజ సిద్ధంగా వ్యవసాయం చేసి సారవంతమైన భూములు మన తరాలకు అందించారని అని అన్నారు. ప్రస్తుతం రైతులు పెరిగిన అవగాహన రీత్యా వ్యవసాయం లో అనేక రసాయనిక ఎరువులు పురుగు మందులు గడ్డి మందులు వాడుతున్నారు. దాని వలన భూ సారం దెబ్బతిని వ్యవసాయం లో పెట్టుబడి పెరుగుతుంది అన్నారు. రైతు సోదరులు భూసార పరీక్షలు చేసుకుంటూ సహజ సిద్ధ వ్యవసాయ పద్ధతులు పాటించాలీ అని అన్నారు. నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ (ఎన్. ఎం.ఎన్.ఎఫ్) పథకం లో భాగంగా నామ్సానిపల్లి గ్రామం పైలట్ గ్రామం గా ఎన్నిక అయిందని. రైతు సోదరులు రసాయన ఎరువులు పురుగుమందులు కాకుండా సహజ సిద్ధ వ్యవసాయం చేయాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు రైతు చేలల్లో భూసార పరీక్ష కోసం మట్టి నమూనాలు తీసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి భాస్కర్ వ్యవసాయ విస్తరణ అధికారి సంధ్య , రైతులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032

ప్రత్యేక ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

శనివారం14 జూన్2025



## ప్రభుత్వ పాఠశాలలో మొదటి రెండవ ర్యాంక్ వచ్చిన వారికి పారితోషకం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం జెడ్పిఎచ్ ఎస్ పాఠశాలకు చెందిన 10 వ తరగతి లో మొదటి ర్యాంక్ అండేకార్ జయశ్రీ, గోలి శ్రీ ప్రణతి రెండవ ర్యాంక్ వచ్చినవారికి ఒక్కొక్కరికి 3000/- రూపాయలు చొప్పున ఇద్దరికి 6000/- రూపాయలు బూడిద దేవేందర్ రెడ్డి ఇవ్వడం జరిగింది.అదే విధంగా ఇంగ్లీష్ సబ్జెక్టులో 10/10 తెచ్చుకున్న వారికి గీతా రాణి టీచరు (ఇంగ్లీష్ టీచర్) ఒక్కొక్కరికి 1000 రూపాయలు చొప్పున 2000 రూపాయలు ఇవ్వడం జరిగిందని టీచర్ గీతారాణి తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ ఎంఈఓ గురువారావు హాజరైనారు.ఈ కారుఅక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కొండ ధనలక్ష్మి మాజీ సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,కొండ గణేష్,సిలివేరు రమేష్,పందుల నాగేష్,పందుల శరత్ లక్ష్మానచారి,టీచర్లు శివజ్యోతి,ఉస్మాన్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వారి వార్త అవాస్తవం కలెక్టర్ బాదావత్ సంతోష్ ఖండన

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్‌కర్నూల్ :-



వరి కొనుగోళ్ల సమస్యలపై సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌ను కలిసిన రైతులను కలెక్టర్ బాదావత్ సంతోష్ "వరి ఎందుకు వేస్తున్నారు?" అని ప్రశ్నించారని శుక్రవారం ఒక ప్రముఖ దినపత్రికలో ప్రచురితమైన వార్తపై జిల్లా కలెక్టర్ తీవ్రంగా స్పందించారు. ఆ వార్త పూర్తిగా అవాస్తవమని, తాను అలాంటి వ్యాఖ్యలు చేయలేదని కలెక్టర్ ఖండించారు. ప్రజావాణిలో ఆ రోజు ఎలాంటి రైతులు తనను కలవలేదని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆయన అధికారికంగా ఒక ఖండన ప్రకటన విడుదల చేశారు."వాస్తవాలను నిర్ధారించకుండా, మా వివరణ లేకుండా ఇలాంటి వార్తలను ప్రచురించడం బాధాకరం. ప్రచురణకు ముందు సంబంధిత అధికారుల అభిప్రాయాలను కోరాల్సింది న్యూస్ మీడియా బాధ్యత. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చూడాలి," అని కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు.

## విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికీ జగదీశ్వర్ గౌడ్ నివాళులు



శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 13 (ప్రజాగొంతుక) : అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం తీవ్ర విషాదకరం. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారిని గుర్తుచేస్కుంటూ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, వి. జగదీశ్వర్ గౌడ్ నివాళులు అర్పించారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ. బాధిత కుటుంబాలకు ఆ భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థిస్తున్నాము అని అన్నారు.




## విమాన ప్రమాదం పై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 13 (ప్రజాగొంతుక) : అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద చోటు చేసుకున్న విమాన ప్రమాదం దేశవ్యాప్తంగా విషాదాన్ని నింపింది. లండన్‌కి బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం (%ూ×% 171) టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలిన ఘటనపై పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ విషాదకర ఘటనపై స్పందిస్తూ, "ఈ సంఘటన అత్యంత బాధాకరం. ఎంతోమంది ప్రయాణికుల జీవితాలను ఈ ప్రమాదం బలిగొనడం మాకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది," అని ఆయన పేర్కొన్నారు. ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇక ఈ ప్రమాదంలో గాయపడ్డవారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని మనసారా ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.

## ఎంపీ వద్దిరాజు హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో సరస్వతమ్మకు పరామర్శ

ప్రజాగొంతుక /హైదరాబాద్ /జూన్ /13



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మంకు చెందిన సుంకర సరస్వతమ్మను హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో పరామర్శించారు.ఎంపీ రవిచంద్ర చిరకాల అభిమాని చిరంజీవి తల్లి సరస్వతమ్మ మోకాలు శస్త్రచికిత్స చేయించుకుని కిమ్స్ ఆస్పత్రిలో విశ్రాంతి తీసుకుంటున్నారు.ఎంపీ వద్దిరాజు శుక్రవారం సాయంత్రం ఆస్పత్రికి వెళ్లి సరస్వతమ్మను పరామర్శించి, అందుతున్న వైద్య సేవల గురించి చిరంజీవిని అడిగి తెలుసుకుని, త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు.

## జడ్పీ ఉన్నత పాఠశాలకు ప్రింటర్ ను బహుకరించిన పూర్వ విద్యార్థి బైరి శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:

మండలంలోని పెంబర్తి జడ్పీ ఉన్నత పాఠశాలకు2004-05 పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థి బైరి శ్రీనివాస్ హెచ్పీ ప్రింటర్ ను బహూకరించడం జరిగింది.అలాగే 2025 సం? పదవ తరగతిలో పాఠశాల ప్రథమస్థాయిలోనిలిచిన అంబాల స్పందనకు నగదు బహుమతి 1500రూపాయలు,ద్వితీయస్థాయి పొందిన తాళ్ళపెల్లి సౌజన్యకు1001- నగదు బహుమతి అందించడంజరిగింది.నగదు బహుమతులు మరియు ప్రింటర్ ను బహూకరించినబైరి శ్రీనివాస్ కి మరియు 2004-05 బ్యాచ్ పూర్వ విద్యార్థులు అందరికిపేరు పేరున పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి నాగారాణి మరియు ఉపాధ్యాయబృందం కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది.సమావేశంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు
వెంకటేశ్వర్లు,మృణాళిని,విజయ,శ్రీనివాస్,సుభాష్,హన్మంతరావు,ఉమాదేవి,వసంత, క్షేతి,శ్యామ్‌సుందర్,పూర్వ విద్యార్థులు నరేష్,కనకరాజు,నర్సింహులు,సి. హెచ్ రాజు,చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ పోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 13 (ప్రజాగొంతుక) : మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలో గల శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయం 14వ వార్షికోత్సవం కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తో కలిసి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబశివరావు, బృందరావు, సత్యం, అక్కరావు, రాములు యాదవ్, నర్సింహ, వెంకటేష్ ,ముక్తార్, వెంకటేష్, హరి కృష్ణ ,శ్రీజ రెడ్డి, శశిరేఖ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు



## టీపిసిసి ప్రధానకార్యదర్శులకు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోదేం వీరయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శులు గా నూతనంగా నియమితులైన నల్లపు దుర్గాప్రసాద్,నాగా సీతారాములు, మోతుకూరి ధర్మా రావు కు హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన పినపాక నియోజకవర్గ' బి'బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బెల్లంకొండ వాసుదేవరావు,భూర్గంపహాడ్ మాజీ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పూలపెల్లి సుధాకర్ రెడ్డి.తదితరులు పాల్గొన్నారు.






## నూతనంగా ఏర్పడిన నాలుగు పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం...

– సిపి అంబర్ కిషోర్ ఝూ ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు మంజూరైన పోలీస్ స్టేషన్లను శుక్రవారం రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, బాను ప్రసాద్ రావు లు, రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ ఐపిఎస్., పెద్దపల్లి కలెక్టర్ శ్రీ కోయ హర్ష, పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్ లు తదితరులతో కలిసి నూతనంగా మంజూరైన ఎలిగేడు పోలీస్ స్టేషన్, పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ లను ప్రారంభించారు. నూతన పోలీస్ స్టేషన్ ల ఏర్పాటుకు మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చేసిన ప్రయత్నం, కృషి ఫలితగా ఒక రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోనే నాలుగు పోలీస్ స్టేషన్లను మంజూరు కావడం జరిగింది అని ఇది గొప్ప విషయం అన్నారు. నూతనంగా ఏర్పడిన పోలీస్ స్టేషన్లో అధికారులకు సిబ్బంది అనుభవం కలిగిన వారిని ఇవ్వడం జరిగింది. అదే విధంగా వారికి క్రైమ్ పై, రిసెప్షన్ డ్యూటీస్ లపై సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. నూతన పోలీస్ స్టేషన్ ల ద్వారా ప్రజలకు మరింత అందుబాటులో ఉంటూ సమస్యలు మరింత తొందరగా పరిష్కారమయ్యే అవకాశం ఏర్పడింది. ప్రజలకు నమ్మకం భరోసా కలిగే విధంగా విధులు నిర్వహిస్తామని సీపీ తెలిపారు.

## విమాన ప్రమాదం జరగడం చాలా దురదృష్టకరం

మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్? ఇండియా విమానం కూలిపోయిన దుర్ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమాన ప్రమాదం జరగడం చాలా దురదృష్టకరం అందరూ సురక్షితంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్న బాధితులను,వారి కుటుంబాలను ఆదుకోవడానికి వేగంగా సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## పాముకాటు కు గురై మహిళ మృతి, నివాళులర్పించిన బి.ఆర్.ఎస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల సాలెబజార్ కు చెందిన పోలూరి రమణ పాతచర్ల లోని తన దుకాణం లో గురువారం సాయంత్రం పాముకాటుకు గురై చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఈ సందర్భంగా పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించిన చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, బీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వేంకటేశ్వరరావు ,యూత్ అధ్యక్షులు అంబోజీ సతీష్,పార్టీ సీనియర్ నాయకులు పంజా రాజు ,తడికల బుల్లేబ్బాయి ,బొజ్జ సాయి ప్రణయ్ (బాచి) ,కనుకు వీరభద్రం తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు దేశంలో
# మేకిన్ ఇండియా స్వచ్ఛభారత్

11 సంవత్సరాల మోదీ ప్రభుత్వంలో సంకల్పంతో సహకార మహేశ్వర మండల శాఖ కార్యశాల
మహేశ్వరంమండల్ అధ్యక్షుడు టి యదీష్ ఆధ్వర్యంలో కార్యశాల ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో మహేశ్వరం మండల అధ్యక్షులు టి యాదిష్ అధ్యక్షతన మండల కార్యశాల 13 జూన్ 25 శుక్రవారం రోజున పెద్దపులి నాగారం గ్రామంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో... బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కన్వీనర్ బిజెపి మండల మహేశ్వరం ఇంచార్జ్ బోసుపల్లి ప్రతాప్ మాట్లాడుతూ... భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి అయినందున దేశంలో మేకింగ్ ఇండియా స్వచ్ఛభారత్ రైతులకు పేదలకు గ్రామపంచాయతీ లకు నిధులు అందించడమే కాకుండా మన భారతదేశాన్ని ప్రపంచ అగ్రదేశాలలోనే జిడిపి 11వ స్థానం నుంచి 4వ స్థానానికి తేవడం జరిగింది మరో రెండు మూడు సంవత్సరాలలో అగ్రరాజంగా మన భారతదేశం అంటూ రైతులకు ఎరువులు ఈ కార్యక్రమంలో భాగంగా.. ముక్క నరసింహ రెడ్డి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు, పాపయ్య గౌడ్ బిజే కెఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే జంగయ్య యాదవ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎం సుదర్శన్ రెడ్డి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, అనంతయ్య గౌడ్ బిజెపి చేవెళ్ల సహా కన్వీనర్, యాదయ్య గౌడ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి, మాధవాచారి బిజెపి జిల్లా కౌన్సిల్ నెంబర్, కుండే వెంకటేష్ బీజేవైఎం పార్లమెంట్ కన్వీనర్, కుండే కుమార్ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, సుదర్శన్ యాదవ్ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, దేశ నాయక్ రాష్ట్ర నాయకులు బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# జై నడిగడ్డ యువత నూతన కమిటీ

స్ఫూర్తి బ్యూరో మల్దకల్ 13 జోగులాంబ గద్వాల జిల్లా
-.నూతన అధ్యక్షుడిగా పల్లె రాజు నియామకం...-జిల్లా కమిటీ తో పాటు మండలాల కన్వీనర్ల ఎంపిక,



జై నడిగడ్డ యువత జోగులాంబ గద్వాల జిల్లా నూతన కమిటీని ఇప్పటివరకు పని చేసిన జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ రామక్రిష్ణ ముదిరాజ్ మరియు జిల్లా సమన్వయకర్తల ఆధ్వర్యంలో గురువారం ఎంపిక చేశారు. శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి వెలసిన మల్దకల్ మండల కేంద్రంలో ఈ నూతన కమిటీని ఎంపిక చేశారు.జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన జై నడిగడ్డ యువత నాయకులు సమావేశమై ఏకాభిప్రాయంతో నూతన జిల్లా కమిటీనిఎంపికచేశారు.నూతనంగా ఎంపిక అయిన కమిటీ చేపట్టబో యే కార్యక్రమాలను సమావేశంలో పలు అంశాలు చర్చించారు మొదటి ప్రాధాన్యతగా విద్యా, వైద్యంతో పాటు సామాజిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. రాజకీయపరమైన అంశాలకు తావు లేకుండా సేవా భావంతో ముందుకు వెళ్లడానికి నిర్ణయిం చారు. రాజకీయపరంగా కాకుండా సేవాభావంతో పనిచేసే వారికే ఈ కమిటీలో అవకాశం కల్పించారు.జిల్లా కన్వీనర్ - పల్లె రాజ్,మండల కన్వీనర్లుగట్టు - రమేష్,అయిజ- నరేష్,మల్దకల్- మధు గౌడ్,వడ్డేపల్లి- లక్ష్మణ్,రాజోలి- గజేంద్ర,ఉండవెల్లి- ప్రవీణ్,మనోపాడు- శాంతకుమార్,ఇటిక్యాల- శివ,ఎర్రవల్లి- వెంకటేష్ యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందిఇట్టి కార్యక్రమానికి డాక్టర్ మహేందర్యాదవ్ ,రామాంజనేయులు గౌడ్, ఈరన్న గౌడు, బిసి శ్రీనివాస్,అశోక్ కుమార్ , కురువ వీరేష్ ,బోయ సత్యం, మల్లి కార్జున్,తాటికుంటవీరేష్,నరసింహులు గౌడ్, మోహన్, రామాంజ నేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లో చోరీకి పాల్పడిన దుండగులు.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 13: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని ఎస్సీ వాడలో గురువారం రాత్రి తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన సంఘటన చోటుచేసుకుంది. బాధితురాలు కుంట మాధవి తెలిపిన వివరాల ప్రకారం గురువారం బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి శుక్రవారం ఉదయం వచ్చేసరికి తమ ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్నాయని చెప్పడం జరిగింది. ఇంటి లోపలికి వెళ్లి చూడగా బీరువా తాళాలు పగలగొట్టి వస్తువులు, చీరలు చిందిరా వందరగా ఉన్నాయని చూడగా 53 తులాల వెండి, 16 వేల రూపాయల నగదు గుర్తుతెలియని దుండగులు దొంగతనానికి పాల్పడ్డారని ఈ విషయంపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని తెలిపారు.



# అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్

ప్రజాగొంతుక,చౌడాపూర్:అర్హులైన ప్ర తి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ అన్నారు.పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శు క్రవారం రోజున మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారునికి ప్రోసిడింగ్ అందజేసి,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను, ఇతర హామీలను నెరవేరుస్తుందన్నారు.నిరుపేదలకు సొంతింటి కల నెరవేరబోతుందని ఆయన పేర్కొన్నారు.అందరికీ ఒకేసారి ఇల్లు రావని,మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు.ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,అధైర్యపడవద్దని అర్హులైన వారికీ ఇల్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ ది అని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ వహీదా కతున్,ఎంపీడీవో సోమలింగం,ఇంచార్జ్ ఎంపీఓ,పంచాయితీ కార్యదర్శి రాజిరెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షుడు యాదయ్య,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాము,జంగయ్య,హనుమంతు,రాజయ్య,చెన్నయ్య,రమేష్,నర్సింలు,సుమంత్,మణికంఠ,నరేష్ ,వెంకటయ్య,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం ప్రజలకు చుట్టం




ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి చట్టం పేద ప్రజలకు రైతులకు చుట్టంలాంటిదని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. ఆయన చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారంలో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడారు, భూభారతి చట్టంలో రైతులకు ప్రజలకు అనుగుణంగా అనేక సెక్షన్లకూడిన అంశాలు ఉన్నాయని ,ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రైతులకు , ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు, రైతులందరూ ఈ సదస్సులను ఉపయోగించుకోవాలని కోరారు,ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ తహసిల్దార్ వీరాభాయ్,తాజా మాజీ కౌన్సిలర్ కొయ్యాడ సైదులు గౌడ్,ఆర్ఐ బాణాల రామ్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఎర్ర ఉషమ్మ భుజంగం,వార్డు అధ్యక్షులు పాశం శ్రీనివాస్, లందగిరి యాదయ్య గుండబోయిన ఐలయ్య యాదవ్,గోపన బోయిన మహేష్ యాదవ్, ఎర్ర శంకర్ బద్రి బాలరాజ్, రైతులు రాచకొండ చిరంజీవి , గోపన్న బోయిన జంగయ్య,తదితరులు పాల్గొన్నారు,



# బిక్య తండాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పత్రాలు అందజేత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 13: మెదక్ జిల్లా. శివంపేట మండలం, బిక్య తాండ గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా ప్రభుత్వంలో భాగంగా ఇంద్ర మహిళ నిర్మాణం చేపట్టాలని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలను గ్రామపంచాయతీ కార్యదర్శి మహమ్మద్ అలీ,తాండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు తిరుపతి రాథోడ్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు కోలా మాన్సింగ్ మరియు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, గ్రామ ఉపాధ్యక్షుడు కన్య నాయక్, పూల్ సింగ్ తండావాసులు పాల్గొని లబ్ధిదారులకు పత్రాలను అందజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి లబ్ధి పత్రాలు పొందిన తండావాసులు పాలాభిషేకం చేయడం జరిగింది

# ఫలించిన ట్రైబల్ జర్నలిస్టులా కృషి

## సర్క్యులర్ జారీ చేసిన జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి



ప్రజా గొంతుక/హనుమకొండ జిల్లా జూన్ 13 న్యూస్ హన్మకొండ జిల్లాలో పనిచేస్తున్న ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు వివిధ పత్రికలలో, చానల్స్ లో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి బుధవారం సర్క్యులర్ జారీ చేశారు. ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ,హన్మకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్ట్ ల పిల్లలకు ప్రయివేట్ పాఠశాల లో 50% రాయితీ ఇవ్వాలని కోరుతూ సోమవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం స్పందించిన డిఇఓ వాసంతి గారు సర్క్యులర్ జారీ ఆదేశాలు చేశారు. ఈరోజు సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వెంకట్ నాయక్ మాట్లాడుతూ సమాజం లో బాధ్యతయుతంగా పని చేస్తున్నా జర్నలిస్ట్ ల పిల్లలకు రాష్ట్ర వ్యాప్తంగా రాయితీ కల్పించే దిశగా ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ కృషి చేస్తున్నదని అన్నారు. హన్మకొండ జిల్లా జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించిన, డీఈవో వాసంతికి ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకట్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి భానోత్ భాస్కర్ నాయక్, జిల్లా నాయకులు లావుడియా రాజు నాయక్ ,హన్మకొండ జిల్లా అధ్యక్షులు గూగులోతు హుస్సేన్, హైదరాబాద్ అధ్యక్షులు రామ్ కుమార్, , అజ్మీర వెంకట్ లకావత్ సుమన్ నాయక్ భూక్య మోహన్ నాయక్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్వాడీ స్కూల్ లో అక్షర అభ్యాసం



ప్రజా గొంతుక డెస్క్ ఖమ్మం జిల్లాలో 18వ డివిజన్ నందు అంగన్వాడీ స్కూల్ నందు బడిబాట మరియు అక్షర అభ్యాసం కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా 18 వ డివిజన్ కార్పొరేటర్ మందడుపు లక్ష్మీ మనోహర్,మరియు డివిజన్ నాయకులు అదే విధంగా మహిళలు, ముస్తఫా నగర్ సెక్టార్ సూపర్వైజర్ సిహెచ్.విజయ లక్ష్మీ,అంగన్వాడీ టీచర్లు సిహెచ్.పద్మ, బి.ధనలక్ష్మీ, జి కృష్ణవేణి మరియు ఆశ విజయ పాల్గొనడం జరిగింది.